# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది: **29-12-2005** గురువారము ఉదయము గం.**11.00**లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: **21-12-2005.** విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

**1/540** - ది.**18-11-2005** శుక్రవారము ఉదయం గం.**10.30**ని॥ లకు (స్పెషల్ నాలెడ్జ్ వారి నుండి కో-ఆప్టెడ్ మెంబర్లను ఎన్నుకొనుట) జరిగిన ప్రత్యేక; ఉదయము గం.**11.30**ని॥ లకు (మైనార్టీస్ వర్గము నుండి కో-ఆప్టెడ్ మెంబర్లను ఎన్నుకొనుట) జరిగిన ప్రత్యేక మరియు ది.**23-11-2005** బుధవారము ఉదయం గం.**10.30**ని॥లకు మరియు ది.**24-11-2005** గురువారము ఉదయం గం.**11**లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/541**- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

**3/542**- కౌన్సిల్ తీర్మానము నెం.**209**, తేది: **27-10-2005**లోని అంశము ''పాయకాపురం ప్రాంతంలో (**55, 56, 57, 58, 59** డివిజన్లు) జనన, మరణ నమోదు కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయు విషయము'' అను ప్రతిపాదనపై ''ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినది''గా తీర్మానించియున్నారు.

అందుపై దిగువ పేర్కొనిన వివరములను కౌన్సిల్ వారి దృష్టినందు వుంచడమైనది.

**53**వ డివిజన్‌కు చెందిన సింగ్‌నగర్ ప్రాంతములో **17**వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయము నందు జనన, మరణ నమోదుకు సంబంధించిన **12**వ డివిజన్ కలదు. గత పది మాసముల జనన మరణములను పరిశీలించిన యెడల ఈ ప్రాంతము నందు నెలకు షుమారు **30** నుండి **40** జననములు, మరియు **25** నుండి **30** మరణాలు నమోదు అవుచున్నాయి. సదరు కేంద్రము నందు అంతకు మించి ఎక్కువ జనన మరణాలు నమోదు అగుచున్న యెడల మరియొక కేంద్రమును పాయకాపురం ప్రాంతంలో ఏర్పాటు చేయవచ్చును.

పై కారణముల వలన పాయకాపురం ప్రాంతంలో ప్రత్యేక జనన మరణ నమోదు కేంద్రము ఏర్పాటు చేయుటకు సాధ్యపడదని కౌన్సిల్ వారికి తెలియజేస్తూ, ఇందుకుగాను ప్రజల సౌకర్యార్థం, ఆ ప్రాంతానికి చెందిన జనన మరణ సబ్-రిజిస్ట్రారును వారంలో **3** రోజులు సింగ్‌నగర్‌లోను, మరో **3** రోజులు పాయకాపురంలోను ప్రజల సౌకర్యార్థం హాజరై జనన, మరణాల నమోదు చేయుటకు ఏర్పాటు చేయవచ్చునని తెలియచేయడమైనది.

4/543- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మున్సిపల్ పరిపాలనా శాఖ వారు తమ లేఖ నెం.7685/కె2/2005, తేది.2-5-2005 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పని చేస్తున్న శ్రీమతి టి.సత్యవతి మరియు వీరులపాడు మండలం జుజ్జూరులో మండల్ పరిషత్ ఎలిమెంటరీ స్కూలులో సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేస్తున్న, శ్రీమతి వై.లక్ష్మి కుమారి గార్లు పరస్పర బదలీ కొరకు దరఖాస్తు చేసుకొనియున్నారని తెలుపుతూ కార్పోరేషను వారి అభిప్రాయాలను కోరియున్నారు.

అమలులో వున్న రూల్స్ ప్రకారం సదరు ప్రతిపాదనను కార్పోరేషను వారి అనుమతితో జిల్లా విద్యాశాఖాధికారి గారి ద్వారా ప్రభుత్వమునకు పంపవలసియున్నది.

కావున, ఈ విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పోరేషను వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (కె3-38645/2005)

5/544- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన జి.డి.ఇ.టి. యం.సి.హెచ్. స్కూలులో, స్కూలు అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీమతి జి.రాజరాజేశ్వరి గారు తమ భర్త శ్రీ.కె.వి.సతీష్‌కుమార్, విజయనగరం పురపాలక సంస్థ ఆధీనములోని మునిసిపల్ హైస్కూలులో, స్కూలు అసిస్టెంటుగా పని చేయుచున్నారు అని తెలుపుతూ తమ కుటుంబ సభ్యులు కూడా విజయనగరములో వున్నందున తమను విజయనగరం పురపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

అమలులో వున్న రూల్స్ ప్రకారం సదరు ప్రతిపాదనను కార్పోరేషను వారి అనుమతితో జిల్లా విద్యా శాఖాధికారి ద్వారా ప్రభుత్వమునకు తదుపరి చర్య కొరకు పంపవలసియున్నది.

కావున, సదరు టీచరుగారి బదిలీ విన్నపముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పోరేషను వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-45979/2005)

6/545- కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలములో ఉన్న చెవిటికల్లు అను ఊరిలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పని చేస్తున్న శ్రీమతి బి.ఎన్.ఎస్.ఎం.శ్రీవాణి గారు తమ కూతురు తలసమీయా అనబడు జబ్బుతో పుట్టినప్పటి నుండి బాధపడుచున్నారనియు వైద్యము కొరకు తరచూ విజయవాడకు రావలసియున్నదనియు ఈ రాకపోకల వలన తమకు శ్రమ కలుగుచున్నందున తమను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరుచున్న అర్జీపై ప్రభుత్వము వారు తమ లేఖ నెం.5049/కె2/2003-3, తేది.3-2-2005 ద్వారా సదరు విషయమును తెలుపుతూ ఆమె బదలీపై విద్యా శాఖ వారు కూడా అంగీకరించియున్నందున శ్రీమతి బి.ఎన్.ఎస్.ఎం.శ్రీవాణి గారి కేసును స్పెషల్ కేసుగా పరిగణలోకి తీసుకొని ఈ ఆఫీసు వారి ఆమోదమును కోరియున్నారు.

విద్యా శాఖ వారు ఈ బదిలీని అంగీకరించినట్లుగా మునిసిపల్ పరిపాలనా శాఖ వారు తెల్పినందున, శ్రీమతి బి.ఎన్.ఎస్.ఎం.శ్రీవాణి గారి కేసును స్పెషల్ కేసుగా భావించుచూ, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్కూలులో ఆమెను సెకండరీ గ్రేడ్ టీచరుగా బదిలీ చేయుటకు ఈ కార్పోరేషనునకు అభ్యంతరములు లేవని ప్రభుత్వమునకు తెలియచేయవలసియున్నది.

కావున, ఈ విషయముపై సానుకూలముగా స్పందించవలసినదిగాను సదరు విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (కె3-35968/2003)

7/546- సర్వే సెటిల్‌మెంట్సుకు సంబంధించి యూజర్ చార్జీలు రివైజ్ చేసిన ప్రకారము వసూలు చేయుటకు డైరెక్టర్ ఆఫ్ సర్వే మరియు ల్యాండ్ రికార్డ్సు వారిని గవర్నమెంటు ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి.నెం.2004, తేది.13.12.2004 నందు ఆదేశించబడియున్నది. ఆ ప్రకారము హైదరాబాద్ అర్బన్ ఏరియాలో ఈ క్రింది విధముగా యూజర్ ఛార్జీలు రివైజ్ చేయబడియున్నవి.

| | పాత రేట్లు | పెంచిన రేట్లు |
|---|---|---|
| టి.యస్.యల్.ఆర్స్ | 10-00 | 300-00 |
| టి.ఓ.యమ్స్ | 10-00 | 300-00 |

విజయవాడ నగరపాలక సంస్థ కూడ అర్బన్ ఏరియా క్రిందకు వచ్చును. కావున నగరపాలక సంస్థ వసూలు చేయుచున్న ప్రస్తుత చార్జీలు ఈ క్రింది విధముగా రివైజ్ చేయవచ్చును.

| | ప్రస్తుతము వసూలు చేయుచున్న రేట్లు | ప్రతిపాదించిన పెరుగుదల రేట్లు |
|---|---|---|
| డిమార్కేషన్ "యఫ్" లైను (స్థలం సరిహద్దులు నిర్ణయించుటకు) | 160/- | 500/- |
| టి.యస్.ఎల్.ఆర్. యన్.టి.ఎస్. నెం. (టవున్ సర్వే ల్యాండ్ రికార్డు న్యూ టవున్ సర్వే నెంబరు ఒక్కింటికి) | 160/- | 500/- |
| సర్వే స్కెచ్ యన్.టి.ఎస్. నెంబరు ఒక్కదానికి | 160/- | 500/- |

పై తెల్పిన ప్రతిపాదిత రేట్లు పెంచు విషయముపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-60622/2005).

**8/547** – విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో గతములో వున్న ఆక్రమణలు తొలగించు సందర్భములో ప్రత్యామ్నాయ యింటి స్థలమును కేటాయించడం జరిగి ఇప్పటికే అనేకులు తమ ప్లాట్లను ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి రిజిష్టరు చేయించుకొనియున్నారు. సదరు స్థలము కేటాయించబడిన అర్హులైన లబ్దిదారులకు (ఎలాటీలు), ఊర్మిళా సుబ్బారావు నగర్‌లో చ.గ. ఒక్కింటికి రూ.**30**/-లు చొప్పున మరియు పాయకాపురం, శాంతినగర్, కుందావారి కండ్రికలలో రూ.**15**/-ల చొప్పున మరియు కేటాయింపుదారుడు కాని పక్షములో (నాన్-ఎలాటీలు), దారిద్ర్య రేఖన దిగువ గల కొనుగోలుదారుకు ఊర్మిళా సుబ్బారావు నగర్‌లో చ.గ. ఒక్కింటికి రూ.**50**/-లు చొప్పున మరియు పాయకాపురం, శాంతినగర్, కుందావారి కండ్రిక కాలనీలో గల వారికి చ.గ. ఒక్కింటికి రూ.**30**/-లు చొప్పున మరియు దారిద్ర్య రేఖకు ఎగువవున్న కొనుగోలు దారులకు ప్రస్తుత మార్కెటు రేటు వ్యాల్యూ ప్రకారము వారి సొంత ఖర్చులపై రిజిష్టరు చేయించుకొనుటకు ది.**28-02-2004** వరకు అవకాశము కల్పించినప్పటికీ యింకనూ సదరు ప్లాటుదారులు యీ అవకాశమును ఉపయోగించుకొనియుండలేదు. ఈ విషయమై పై చెప్పబడిన రేట్ల ప్రకారము సదరు ప్లాటుదారులు రిజిష్టరు చేయించుకొనుటలో అవకాశమివ్వవలసినదిగా గవర్నమెంటు వారిని కోరిన మీదట ది.**31-03-2006** వరకు తమ ప్లాట్లను రిజిష్టరు చేయించుకొనుటకు జి.ఓ.యం.యస్. నెం.**1542**, తేది: **11-8-05** నందు (జి.ఓ. జత చేయడమైనది) ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున సదరు గవర్నమెంటు జి.ఓ.యం.యస్. నెం.**1542**, తేది: **11-8-05**ను రికార్డు చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-**818/98**).

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**9/548** – స్థానిక దుర్గాపురంలోని బ్రహ్మానంద రెడ్డి బ్రిడ్జి (కొత్త వంతెన) ప్రక్కన మరొక వంతెన నిర్మించాలని ప్రతిపాదించుచున్నాము. నగరం సింగ్‌నగర్ వైపు పెరిగిపోయి లక్షలాది మంది ప్రయాణించడం వలన ట్రాఫిక్ పెరిగి రాకపోకలకు అంతరాయం కలుగుచూ తరచూ ట్రాఫిక్ ఆగిపోవుచున్నది. కావున, సదరు బ్రిడ్జిని నిర్మించాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**10/549** – అజిత్‌సింగ్ నగర్‌లో ఏ.పి. ట్రాన్స్‌కో వారు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫారమ్ చుట్టూ చాలా వాటికి ఫెన్సింగ్ వేయలేదు. అందువలన వారం రోజుల క్రితం వడ్డెర కాలనీలో ఒక మేక చనిపోయినది. ముందు ముందు ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా ట్రాన్స్‌ఫారమ్స్‌కు ఫెన్సింగ్ వేయాలని తీర్మానము చేసి ఏ.పి. ట్రాన్స్‌కో వారికి తీర్మానము చేసి పంపుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

**11/550** – మన నగరం నుండి రిజిష్టర్ అవుతున్న వాహనాల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని మోటారు వాహనాల పన్ను నుండి సక్రమమైన పరిహారాన్ని యిప్పించాల్సిందిగానూ, కార్పొరేషన్‌కిస్తున్న పరిహారాన్ని సమంజసంగా

పెంచాల్సిందిగానూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**12/551–** నగరంలోని సినిమా థియేటర్లలో యూరినల్స్, టాయిలెట్స్, మంచినీరు (త్రాగునీరు) కు సంబంధించి మరియు పారిశుద్ధ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకొనేలా, పరిశుభ్రంగా వుండేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**13/552–** నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను మల్టీ ఫేరియస్ స్టేడియంగా తీర్చిదిద్దడం ద్వారా నగరంలోని వివిధ క్రీడల అభివృద్ధికి దోహదపడే రీతిలో తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**14/553–** నగరపాలక సంస్థ ఉద్యోగుల, కార్మికుల జీతాల నుండి మినహాయించబడుతున్న ఎల్.ఐ.సి., జి.ఐ.సి., ప్రావిడెంట్ ఫండ్ వగైరా వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**15/554–** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నెహ్రూ నగర్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా వున్నందున ఈ స్కూల్‌ను వి.ఎం.ఆర్.ఆర్. యు.పి. స్కూల్‌లో కలుపవలసిందిగానూ, ఎ.పి.ఎస్.ఆర్.యం. హైస్కూల్ ఆవరణలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఆ స్కూల్‌ను పైన పేర్కొన్న యు.పి. స్కూల్‌లో కలిపేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ డి.వి.రమణ బాబు, **31**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**16/555–** విజయవాడ నగరములో నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ కాంప్లెక్స్‌లు, అపార్టుమెంట్లలోని సెల్లార్లలో షాపులు, గదులు నిర్మిస్తుండటంతో వాహనాల పార్కింగ్‌కి తగిన స్థలం లేక వాహనాలు రోడ్లపైనే నిలబెడుతుండటంతో అనేక ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు ఉద్భవిస్తున్నాయి. కమీషనర్ గారు ఈ విషయంలో స్పందించి బీసెంట్ రోడ్డులోని సెల్లార్లలోని షాపులని తొలగించే ప్రయత్నం చేయడం అభినందనీయమైన విషయం. కాని ఆయన గవర్నరుపేటలోని ఒకటీ, రెండు రోడ్లకి మాత్రమే పరిమితం కావడం సరికాదు. విజయవాడలోని ఒన్ టౌన్, గవర్నరుపేట, బందరు రోడ్డు, పటమట, సత్యనారాయణపురం, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో భవనాలలోని సెల్లార్లలో షాపులు నిర్మించి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు సృష్టిస్తున్నారు. దీన్ని దృష్టిలో వుంచుకొని గౌరవ కమీషనర్ గారు సమదృష్టితో వ్యవహరించడం ద్వారా కీలకమైన అన్ని ప్రాంతాలలోని సెల్లార్లలో నిర్మించిన షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి వత్తిడులు వచ్చినా లొంగకుండా నిరంతర ప్రాతిపదికన సెల్లార్లలో షాపుల తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**17/556 –** నగరంలో నిత్యావసర వస్తువులు ఉల్లిపాయలు, కందిపప్పు, చింతపండు మరియు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగినవి, ఇందువలన కుటుంబ వ్యయం పెరిగి పేద ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారు. కనుక అధిక ధరలను అదుపు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**18/557–** విజయవాడ నగరపాలక సంస్థ పౌరులకు వివిధ రకాలైన ''పెయిడ్ సర్వీసెస్'' అందచేస్తున్న అతి పెద్ద ''సర్వీస్ ప్రొవైడర్''గా వున్నది. కుళాయి కనెక్షన్ లేదా డ్రైనేజి కనెక్షను కావాలన్నా ఇతరత్రా అన్ని రకాల సేవలకు ఛార్జీలు, పన్నుల పేరుతో రక రకాల పన్నులు వసూలు చేస్తున్నాము. కాని పెయిడ్ సర్వీసెస్ అందించే సంసదర్భంలో కార్పొరేషన్ తరపున నిర్లక్ష్య ధోరణి ఉండుట వలన ప్రజలు ఇబ్బందులకు గురియగుచున్నారు. ''పెయిడ్ సర్వీసెస్'' లో లోపాలు జరిగినపుడు కార్పొరేషన్ ఎటువంటి నైతిక భాధ్యతను తీసికుంటున్నట్లు కనిపించుట లేదు. ఉదా॥కు రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నామంటూ మనం వినియోగదారుల నుంచి కుళాయి ఛార్జీలు

నెల నెలా వసూలుచేస్తూ నీటిని సరఫరా చేస్తున్నాము. కాని ప్రతి సంవత్సరము మంచినీటి సరఫరాలో కలుషిత మయ్యి అతిసార, డైయేరియా, వ్యాధుల బారినపడి ప్రజలు మృత్యువాత పడుతున్నారు. కార్పొరేషన్ సేవలలో తప్పిదం వలన మృత్యువాత పడిన వారికి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసికోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**19/558** – మున్నేరు వారుగులో పడి విజయవాడకు చెందిన రవీంద్ర భారతి విద్యార్థులు **15** మంది మృతి చెందడం విచారకరం. ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు నిబంధనలను సక్రమంగా పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరించటం వలన ముక్కుపచ్చలారని పసి పిల్లలు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. వారి తల్లిదండ్రులు తీవ్ర మనస్థాపనకు గురియగుచున్నారు. అందువలన ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలుచేసే విధంగా జిల్లా విద్యాశాఖాధికారులు వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**20/559**– విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యాన ఉన్న మంచినీటి రిజర్వాయర్ల మెయిన్‌టనెన్స్‌ను క్రమ పద్ధతిలో చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**21/560**– విజయవాడ నగరంలో విచ్చలవిడిగా వైను షాపులు, బార్ అండ్ రెస్టారెంటులు ఏర్పడి వివిధ సెంటర్స్‌లో అనారోగ్యకరమైన వాతావరణం కనబడుచున్నది. అనేకచోట్ల నిబంధనలను ఉల్లంఘించి వైను షాపులను, బార్ అండ్ రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు కూడా నిబంధనలను పరిగణలోకి తీసికోకుండా ఎన్.ఒ.సి.లు ఇస్తున్నారు. దీనిపై అనేక ఆరోపణలు వెలుగు చూశాయి. అందువలన నిబంధనలకు విరుద్ధంగా ఎన్.ఒ.సి.లు పొందిన వైను షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లపై పరిశీలన జరిపేందుకుగాను గౌరవ సభ్యులతో విచారణ కమిటీని నియమించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

**22/561**– ది.**27-11-2005**న ఆదివారం రవీంద్ర భారతి స్కూలు విద్యార్థులు **15** మంది మున్నేరు నదిలో మునిగి చనిపోయిన సంఘటన నగర ప్రజలందరినీ కంట తడిపెట్టించినది. ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు ముందు ముందు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. కనుక ఏ స్కూలు యాజమాన్యం అయిననూ విద్యార్థులను పిక్‌నిక్‌కు తీసుకెళ్ళాలన్నా, ముందుగా సంబంధిత ఇ.ఓ. గార్కి వివరాలు తెలియజేస్తూ అనుమతి తీసుకోవాలి. మరియు ఏ ఏరియాకు తీసుకెళ్తున్నారో, ఆ ఏరియా పోలీస్ స్టేషన్‌కు తెలియపర్చాలి. నిబంధనలు అమలు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ తాజ్‌నోత్ దాస్, **30**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

**23/562**– **30**వ వార్డులో రాజగిరి సింహాచలం వీధిలో డోర్ నెం.**5-6-43/**ఎ నుండి **5-6-59/**ఎ డోర్ నెంబర్లు గల ఏరియాలో సి.సి. రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలకు ఇబ్బందికరంగా వున్నది. కావున పై ఏరియాలలో సి.సి. రోడ్డులు మరియు డ్రైయినేజీలు సకాలములో వేయించగలరని ప్రతిపాదించుచున్నాను.

**24/563**– ఫీరు సాహేబు వీధి, పెద్ద మస్తాన్ వీధిలో మసీదు వీధి, అప్పికట్ల జోసఫ్ వీధి, షరాఫ్ వీధి, కరుణామయ వీధి, ఏసురత్నం వీధి, గాంధీ బొమ్మలు ఎదురుగా వున్న వీధి, రామారావు వీధి, చర్చి వీధి, గురుస్వామి వీధి, లక్ష్మయ్య వీధి, వీరమ్మ వీధి, రాములు వీధి, ముక్కా అప్పారావు వీధిలలో గల డ్రైనేజీలు, మెట్లు, రోడ్లు, రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**25/564**– రాజగిరి సింహాచలం గారి పేరుతో వీధి పేరు నమోదు చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరి వున్నారు. కామందుల వారు దయవుంచి పైన పెట్టిన పేరును ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

**26/565** – నగరంలో నిత్యం పెరుగుతున్న జనాభాతో కొండలు, కాల్వలు, నివేశన స్థలాలతో పరిమితమైంది. అందువల్ల నివేశిత స్థలముల విలువ అమితంగా పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా వున్న

వాస్తవం తెలిసిందే.

నివేశన స్థలాల కొరతను కొంత మేరకైనా తీర్చే ఉద్దేశ్యంతో **1980** ప్రాంతాలలో గుణదల కొండ (మాచవరం, మొగల్రాజపురం, గుణదల) పై భాగాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించగా (సర్వే వివరాలు కార్పొరేషన్ రికార్డుల్లో వున్నాయి), దాదాపు లక్ష చదరపు గజాల స్థలం గృహావసరాలకు వినియోగించవచ్చును. అప్పట్లో అధికారులు అంచనాలు వేశారు. కొండపైకి వెళ్ళటానికి రాకపోకలకి అనువుగా అనువైన ఘాట్ రోడ్లను నిర్మించాలని పై స్థలాన్ని రూల్సు ప్రకారంగా లే-అవుట్ వేసి రోడ్లు, ప్లాట్లు విభజించాలని కొండపైకి బూష్టర్ల ద్వారా దిగువ నుండి మంచినీటి రిజర్వాయర్ల ద్వారా నీటి సరఫరా ఏర్పాటు చేయాలని పథకంలో భాగంగా ఆనాడు ఉద్దేశించబడింది. అయితే షుమారు **600** ఎకరాల వైశాల్యం గల కొండ (బ్రహ్మానందరెడ్డి నగర్ నుండి గుణదల వరకు) ప్రభుత్వ భూమి. అందుచేత కొండను నగరపాలక సంస్థకు ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టరును కోరగా ఉచితంగా ఇవ్వబోమని, ధర చెల్లించాలని ఆనాటి కలెక్టరు గారు చెప్పారు. తర్వాత ఆ గుణదల కొండ అభివృద్ధి పథకం మరుగున పడిపోయింది.

ఇప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నగరపాలక సంస్థలు ప్రజలకు కాలనీలు ఏర్పాటు చేయటం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని సూచన చేశారు. నివేశన స్థలాలకు మైదాన ప్రాంతంలో వున్న తీవ్ర కొరతను నివారించుటకు అదనపు ఆదాయాన్ని పొందుటకు ముఖ్యమంత్రి గారి ఆలోచనకు కార్యరూపం దాల్చుటకుగాను మరల గుణదల కొండ అభివృద్ధి పథకాన్ని గురించి కార్పొరేషన్ తీవ్రంగా ఆలోచించటం అవసరమని భావిస్తూ యావత్తు కొండ ప్రాంతాన్ని విజయవాడ నగరపాలక సంస్థకు దాఖలు పరచవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈలోగా ఘాట్ రోడ్ల ఏర్పాటుకు కొండపైన మంచినీటి ఏర్పాట్లకు వగైరా డిజైన్లు, అంచనాలు రూపొందించుటకు నిపుణత కల్గిన కన్సల్టెన్సీ సంస్థలను సంప్రదించి సాధ్యమైనంత త్వరలో నివేదికను తెప్పించుటకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయుటకు కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**27/566-** నగరంలో అనేక రకాలైన ప్రమాదాల వల్ల ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు అనేక ఇబ్బందులకు కష్ట నష్టాలకు గురౌతున్నారు. అగ్ని ప్రమాదాల వల్ల కొండ చరియలవల్ల, తీవ్ర వ్యాధుల వల్ల తదితర ప్రమాదాల వల్ల తక్షణం సహాయం లేక ఇబ్బందులకు గురౌతున్నారు.

కార్పొరేషన్ అధినేతలుగా మేయరు అట్టి బాధలలో వున్న వారిని కలుసుకొని పరామర్శించి ఆపదలో ఆదుకుంటామని స్వంత మాటలు చెప్పిరావటం సాధారణంగా జరుగుతుంది. కాని అట్టి బాధలకు గురైన వారికి ఎలాంటి తక్షణ సహాయం అందించలేకుండా మేయరు నిస్సహాయ స్థితిలో వున్నారు. నిధులను ఏ విధంగా వినియోగించాలో కట్టుదిట్టమైన నిబంధనలతో మన నగరపాలక సంస్థలో ''మేయరు సహాయ నిధి''ని ఏర్పాటుకు అనుమతించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ ఫండుకు కార్పొరేషన్ నిధుల నుండి కొంత, స్థానిక ధార్మిక సంస్థల నుండి, దాతల నుండి విరాళం వసూలు చేసి, ఆపదలో వున్న వారికి తక్షణ సహాయం మేయరు ఇవ్వటానికి అవకాశం కలిగేంచేలాగా కృషి చేయాలని, కేంద్రంలో ప్రధానమంత్రి రిలీఫ్ ఫండు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వున్నట్లుగా నగరంలో మేయరు సహాయ నిధిని ఏర్పాటు చేయుట సముచితముగా వుంటుందని నిర్ణయిస్తూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి తాడి శకుంతల, మేయరు గారి ప్రతిపాదన</u> **:-**

**28/567-** **1888** ఏప్రియల్ **1**న ఏర్పాటైన విజయవాడ పురపాలక సంఘము క్రమ క్రమంగా ఎదిగి **1981** జూన్‌లో నగరపాలక సంస్థగా స్థాయి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయటంతో రాష్ట్రంలో హైదరాబాద్, విశాఖపట్నం (**1979**) కార్పొరేషన్‌ల తర్వాత మూడవ స్థానంలో అభివృద్ధి చెందుతూ వుంది. **1988**లో పురపాలక సంఘ శత వార్షికోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఆ సందర్భముగా తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదురుగా **100** అడుగుల సెంటినరీ స్థూపాన్ని కూడా నెలకొల్పడం తెలిసిందే. అదే విధంగా **2006** జూన్ నాటికి నగరపాలక సంస్థకు **25** సంవత్సరాలు నిండిన శుభ సందర్భముగా విజయవాడ నగరపాలక సంస్థకు రజతోత్సవాలు (సిల్వర్ జూబ్లీ)లను ఘనంగా నిర్వహించాలని, ఆ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరును, ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారిని, పురపాలక శాఖామాత్యులను ఆహ్వానించాలని నిర్ణయిస్తూ మేయరు అధ్యక్షతన రజతోత్సవ కమిటీని ఏర్పరచాలని ఉత్తమ కార్యక్రమాలను ఆ కమిటీ నిర్ణయించి అందరి సహకారంతో అమలు చేయుటకు అధికారాన్నిస్తూ తీర్మానించుటకు ప్రతిపాదన.

<u>శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

**29/568-** ''ఇంటింటికీ మంచినీటి కుళాయి'' ఇస్తామని చెప్పిన పాలక వర్గాల ఆదాయం పేరుతో నీటి కుళాయిలకు మీటర్లు బిగించే విధానానికి శ్రీకారం చుడుతున్నాయి. ఇళ్ళలోని నీటి మోటార్లకు మీటర్లు, బిగించాలని మౌలిక ఆదేశాలు అధికారులు జారీ చేశారు. అందువలన గత కౌన్సిల్‌లో నీటి కుళాయిలకు మీటర్లు బిగించకూడదు. అనే తీర్మానాన్ని ఆచరణలో అమలు అయ్యేలా చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్, **10**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**30/569 -** డివిజన్‌లో వున్న పండరీపురము కాలనీ యందు అండర్ గ్రౌండ్ ట్రీట్‌మెంటు పంపు హౌస్ యున్నది. పంపు బిగించిన నుయ్యి లోతుగా యున్నది. ఆ నూతి చుట్టూ వున్న ప్యారాపెట్ గోడ కూడా ఎత్తు తక్కువగా వున్నది. కావున ప్రమాదములు జరుగుటకు ఆస్కారము వున్నది. కావున దానిపై ఇనుప రాడ్లువేసి మెష్ వేయునట్లుగా ప్రతిపాదన కోరుచూ దాని యందు గ్రీనరీ కూడా పెంచుటకు ఆ ప్రదేశమును బాగు చేయించి తగు ఏర్పాట్లు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**31/570-** నగరపాలక సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా సంస్థకు సంబంధించిన అన్ని వ్యవహారాలపై కమీషనరు రాష్ట్ర ప్రభుత్వంతో సహా ఇతర శాఖలకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. తాను ముఖ్యమైనవి అనుకున్న అంశాలుపై తన వ్యక్తిగత అభిప్రాయాలను కూడా ప్రభుత్వానికి తెలియచేస్తారు. కాని అవేవి మేయరుకు గాని, మర్వెరికీగాని తెలియవు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలను పూర్తిగా ప్రభావితం చేస్తాయి. కార్పొరేషన్ ఆఫీసరుగా కార్పొరేషన్ విషయాల మీద ప్రభుత్వానికి గాని మరొక శాఖకు గాని కమీషనరు వ్రాసే ఉత్తరాలుగాని వాటిపై తనకు వచ్చే ప్రత్యుత్తరాలు గాని ఆయన స్వంతం గాదు. అది కౌన్సిల్ అధినేత మేయరుకైనా తెలియటం న్యాయ సమ్మతం. పారదర్శకత కలిగి వుంటుంది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ విధానాన్ని మార్చి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ మేయరు పేరు మీదనే మేయరు ద్వారానే జరపాలని పారదర్శకత వుండాలని గత మేయర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

పురపాలక సంఘాల కమీషనర్లు అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఛైర్‌పర్సన్ పేరు మీదనే జరపాలి. అది సరైన విధానం. దానినే కార్పొరేషన్ల కమీషనర్లకు వర్తింపచేయాలని అందుకనుగుణమైన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

**32/571-** నగరంలో కొన్ని పబ్లిక్ రోడ్ల మీద ప్రైయివేటు, అనధికార బస్సు స్టాండులుగా, పార్కింగ్ ప్రదేశాలుగా టూరిస్టు బస్సు యజమానులు స్వేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు. వేలాది మంది ప్రయాణికులనేగాక వందలాది టన్నుల సరుకులు కూడా నిత్యం రవాణా చేస్తున్నారు. ఒకవైపు ఆర్.టి.సి. ఆదాయాన్ని దెబ్బతీస్తుండగా వస్తువుల రవాణావల్ల లక్షలాది రూపాయల పన్నులను ప్రభుత్వం కోల్పోతుంది. ఈ అక్రమార్జన నగరపాలక సంస్థ పబ్లిక్ రోడ్లు ఆధారం కావటం విచారకరం.

ప్రజలకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అసౌకర్యం కలిగిస్తున్న అనధికార బస్ స్టాండు-కం-పార్కింగ్‌ను నిబంధనల మేరకు అరికట్టడానికి తక్షణం కమీషనరు సమర్థవంతమైన చర్యలు తీసికోవాలని కోరుతున్నాం. అది ఆచరణ సాధ్యం కాదని భావిస్తే ప్రతి బస్సు నుండి రోజుకు రూ.**100/-**లు పార్కింగ్ ఫీజు క్రింద వసూలు చేయటం ద్వారా నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలని కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదన.

**33/572-** ప్రతి సంవత్సరం నగరపాలక సంస్థ జనవరిలో డైరీని ప్రచురించి గౌరవ సభ్యులకు, అధికార్లకు పాత్రికేయులకు సైతం పెద్దలకు అందచేసేవారు. అందులో గౌరవ కార్పొరేటర్ల ఫోను నెంబర్లు అధికారుల ఫోను నెంబర్లతో పాటు కార్పొరేషన్‌కు చెందిన స్టేడియంలో వాటర్ రిజర్వాయర్లు వగైరా సంస్థలలో ఫోను నెంబర్లు ఉండేవి.

ఇవిగాక వివిధ పాత్రికేయులు, ఫొటోగ్రాఫర్స్, టి.వి. ఛానల్స్ మరియు రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ, పోలీసు తదితర ముఖ్య శాఖాధికారుల ఫోను నెంబర్లు ఉండేవి. 2005 డైరీ ప్రచురించబడలేదు. అందుచేత కార్పొరేటర్లకు ఆ ఫోను నెంబర్లు అందుబాటులో లేవు. కార్పొరేషన్ అధికారుల నెంబర్లు తెలియక పోవటం ఇబ్బందులకు గురౌతున్నాము.

కనుక పై సమాచారంతో మినీ డైరీని గౌరవ సభ్యుల, అధికారుల సౌలభ్యం కొరకు తక్షణం ఆ డైరీని ఈ ఒక నెలరోజుల్లోగా అందరికీ అందజేయవలసినదిగా ప్రతిపాదన.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

34/573 - కార్పొరేషన్ చట్టం ప్రకారం 10 లక్షల రూపాయలలోపు పనులకు కమీషనరు గారు, 10 నుండి 50 లక్షల రూపాయల వరకు స్థాయీ సంఘము శాంక్షనుచేసే అధికారం వుంది. కాని యాభై లక్షల రూపాయలపై అంచనాలను కౌన్సిల్‌కు శాంక్షను చేసే అధికారం లేదు. సెక్షను-124లో కమీషనరు శాంక్షను అధికారం 20 లక్షలుండగా కార్పొరేషన్ చేసిన విజ్ఞప్తి ఫలితంగా 1996లో దానిని రూ.10 లక్షలకు తగ్గించినట్లు ప్రభుత్వం జారీ చేసింది. కాని చట్టంలో సవరించలేదు. పర్యవసానంగా కొంత మంది కమీషనర్లు సెక్షను ప్రకారం రూ.20 లక్షల వరకు శాంక్షను చేస్తున్నారు. సెక్షను-129 ప్రకారం యాభై లక్షల అంచనా వ్యయాన్ని ముందు స్థాయీ సంఘము, తదుపరి కౌన్సిల్ ఆమోదం తెలిపిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం వారి పరిశీలనకు వారి తుది ఆమోదం కొరకు పంపాలి. ప్రభుత్వ ఉత్తర్వుల తుది దశ ఈ పరిస్థితి మిక్కిలి శోచనీయం. కమీషనరుకు స్థాయీ సంఘానికి ఉన్నట్లుగానే కౌన్సిల్‌కు కూడా (ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా) స్వంతంగా మంజూరుకు సమంజసమైన స్థాయిలో మంజూరు అధికారం వుండాలి. ప్రస్తుత పరిస్థితులలో సెక్షను-129ని సవరిస్తూ దిగువ పరిమితులతో పరిపాలనాపరమైన మంజూరుకు అధికారం వుండాలి.

రూ.500 కోట్ల సంవత్సర ఆదాయం గల కార్పొరేషన్లకు రూ.5 కోట్లు

| | | |
|---|---|---|
| రూ.250-500 కోట్లు ఆదాయం | - | 4 కోట్లు |
| రూ.100-250 కోట్లు ఆదాయం | - | 3 కోట్లు |
| రూ.100 కోట్లకు దిగువ కార్పొరేషన్లకు | - | 2 కోట్లు |

పై అన్ని అంచనాలకు టెక్నికల్ శాంక్షన్ తదనుగుణ్యమైన ఇంజనీరింగ్ అధికారి (చీఫ్ ఇంజనీరు, ఇంజనీర్-ఇన్-చీఫ్‌లు) ఇవ్వాల్సి వుంది.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

35/574 - నగరపాలక సంస్థ ముఖ్య భాగాలైన వార్డు కమిటీలు 10 లేక 12 వార్డులు (డివిజన్లు) కలిపి ఏర్పడుతున్నాయి. ఆ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న, స్వల్ప ఇబ్బందులను పరిశీలించి వాటి నివారణకు కౌన్సిల్ సిఫార్సు మాత్రం చేసే అధికారం ప్రస్తుత రూల్స్ ప్రకారం ఈ వార్డు కమిటీలకు వుంది. ఈ కమిటీలు పరిశీలించి, ఆమోదించి, కౌన్సిల్‌కు వెళ్ళి మరలా ఆ సమావేశంలో ఆమోదం పొంది తదనంతరం అంచనాలు, టెండర్లు, వర్కు ఆర్డర్లు, పనిచేయటం ఇదంతా దీర్ఘ కాల వ్యవధి గల కార్యాచరణ. ఇందువల్ల స్థానికంగా అత్యవసరంగా స్వల్ప మరమ్మత్తులు, పనులు జరగాలన్నా నెలల తరబడి కాలయాపన జరగటంతో అసలు వార్డు కమిటీ ఏర్పాటు లక్ష్యమే దెబ్బ తింటుంది. అందుచేత వార్డు కమిటీల నిర్వహణ రూల్సును పరిశీలించాలి. అర్జంటైన రూ.50,000/-ల లోపు వ్యయం కాగల స్వల్ప చిన్న పనులను బడ్జెట్ కేటాయింపుల కు లోబడి వార్డు కమిటీ మంజూరుచేసే అధికారం కలిగి వుండాలి. అప్పుడే ఈ కమిటీల ప్రయోజనం వుంటుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆలోచించి జి.ఓ. నెం.142 యం.ఎ., అండ్ యు.డి., 18-3-1995 తేదీ గల వార్డు కమిటీ రూల్సులో 24వ క్లాజులో 27(ఎ) గా ఏ ఒక్క పనికైనా రూ.50,000/-లలోపు వున్న పనులను వార్డు కమిటీ మంజూరు చేసే అధికారం కల్గి వుంటుంది. అట్టి పనులకు తక్షణం కమీషనరు అమలు జరిపించాలి. అని కౌన్సిల్ ఆమోదానికి ప్రతిపాన.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

36/575 - నగరంలో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు శాశ్వత ఫొటో గుర్తింపు కార్డులు యివ్వాలా? గతంలో కౌన్సిల్ తీర్మానాలు చేసినా అవి అమలు కాలేదు. ప్రతి పన్ను చెల్లింపుదారునికి పూర్తి వివరాలు, గృహ స్వభావం,

విస్తీర్ణం పన్ను విధింపు వగైరాలు చేసుకొనే వారికి లైసెన్సు ఫీజులు వివరాలతో వారికి కూడా శాశ్వత గుర్తింపు కార్డులు ఇవ్వడం ద్వారా అందరికీ ఎంతో వెసులుబాటు కలుగుతుంది. కనుక **2006** మార్చి **31**లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

**37/576**- ది.**24-09-2005**న జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల ముందు నగరంలో వెనుకబడిన తరగతుల జనాబా లెక్కలు సేకరించుట జరిగినది. అయితే ఈ జనాబా లెక్కల సేకరణలో అనేక అవకతవకలు జరుగుట వలన పలు విమర్శలు ఎదుర్కోవటం జరిగింది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా బి.సి., యస్.సి., యస్.టి., జనాబా లెక్కలు పకడ్బందీగా నిర్వహించవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక ఒక ప్రత్యేక ఏజెన్సీ ద్వారా డివిజన్ల వారీగా బి.సి., యస్.సి., యస్.టి., జనాభా లెక్కలను సేకరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

**38/577**- ప్రస్తుతం నగరంలో ప్రసూతి ప్రయోజన పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు యిచ్చే రూ.**800/-**లు ప్రభుత్వం నిలిపి వేసినది. కనుక కొత్తగా రూరల్ ఏరియాలో ప్రవేశపెట్టిన జననీ సురక్ష పథకం రూ.**1,000/-**లు అర్బన్ ప్రాంతాలలోని గర్భిణీ స్త్రీలకు కూడా యివ్వాలని త్వరగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదన.

**<u>శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

**39/578** - జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో **59** డివిజన్లకు సంబంధించి పూర్తి వివరాలు అనగా డోర్ నెంబర్లతో వీధుల పేర్లు, రోడ్లు, సరిహద్దులతో సహా మ్యాపులతో ప్రతి కార్పొరేటర్‌కు అందజేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

**40/579**- **56**వ డివిజన్‌లో వున్న ఓల్డ్ పాయకాపురంలో ప్రజల సౌకర్యార్థం దాదాపు **100** సంవత్సరముల క్రితం శ్మశాన వాటికను ఏర్పచినారు. కాని నాటి నుండి నేటి వరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. దాదాపు **3**వ డివిజన్‌లో నివశించు హిందూ, ముస్లిం క్రైస్తవ సోదరులకు ఇది దహన సంస్కారములు నిర్వహించుటకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. కావున దీనిని వెంటనే మెరకచేయించి ఉపయోగంలోకి తీసుకురావలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

**41/580**- ఎ.పి. హౌసింగ్ బోర్డు కాలనీ, భవానీపురంలో మోహన్‌లాల్ చంద్ర భాగ్‌సాబూ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూలులో దాదాపు **240** మంది విద్యార్థులు వున్నారు. ఇక్కడ బీద మధ్య తరగతి ప్రజానీకం నివసిస్తున్నారు. కావున ఎలిమెంటరీ పాఠశాలను, అప్పర్ ప్రైమరీ స్కూలుగా అప్-గ్రేడ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**42/581**-**28**వ డివిజన్‌లో కళ్యాణ మండపం రోడ్డు, కళ్యాణ మండపం దక్షిణం రోడ్డు, దాని ఇరు వైపుల సందు రోడ్లు, డ్రైయిన్స్ అధ్వాన్నంగా వున్నవి. కావున రోడ్లు, డ్రైయిన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

**43/582**- అజిత్ సింగ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతినగర్, రాజీవ్ నగర్, కండ్రిక ప్రాంతములలో షుమారు **2** లక్షల మంది నివసిస్తున్నారు. వీరిలో చాలా మంది కూలిపని, ముఠా పనిచేసే కార్మికులు, షాపులలో పనిచేసే గుమాస్తాలు,

ప్రతి రోజు విజయవాడ వెళ్ళి వస్తుంటారు. వీరికి ఏకైక మార్గం అజిత్‌సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి. ఈ బ్రిడ్జి మీద ట్రాఫిక్ జామ్ అయితే గంటల తరబడి ఆగిపోవాల్సి వస్తుంది. అలాగే ఏదైనా ప్రమాదం జరిగినా అదే పరిస్థితి. రిక్షా వర్కర్లు, లాగుడు బండ్లు తోలే వార్కి ముఠా వార్కి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదగా లాగాలి అంటే చాలా యిబ్బంది గా వుంది. కనుక సింగ్ నగర్ రైల్వే గేటు దగ్గర లో- బ్రిడ్జి ఏర్పాటు చేయాలని రైల్వే వార్ని కోరుచూ ప్రతిపాదించుచున్నాను. అలాగే ఈ తీర్మానం కాపీని గౌరవనీయులు శ్రీ లగడపాటి రాజగోపాల్, యం.పి.గార్కి పంపవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ వెంకట సత్యన్నారాయణ, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

44/583- నగరపాలక సంస్థకు సంబంధించిన కార్పోరేటర్లు, అధికారుల విధులను సభ్యులందరూ క్షుణ్ణముగా తెలుసుకొనుటకు వీలుగా సెక్షన్స్‌తో సహా తెలుగులో అచ్చు వేయించి పంపిణీ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/584- కొన్ని లక్షల మంది జీవించు మన నగరములో ఉన్న ఒకే ఒక "స్వరాజ్య మైదానం"ను నగరపాలక సంస్థ ఆధీనములోనికి ఇచ్చు విధముగా రాష్ట్ర ప్రభుత్వమును కోరవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

46/585- 18వ డివిజన్‌లోని బోయపాటి శివ రామ కృష్ణయ్య హై స్కూల్‌లోని 8, 9, 10 తరగతి గదుల పై కప్పు రేకులు భాగా దెబ్బతిన్నాయి. గడిచిన మూడు నెలల క్రితం సంభవించిన తుపానుల వలన భాగా విరిగి పోయినాయి. కానీ సంబంధిత అధికారులు నేటికీ వాటిని బాగు చేయలేదు. కావున తరగతి గదులలోని పిల్లలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు. కనుక ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ విద్యా శాఖ, పాక్షికముగా దెబ్బతిన్న స్కూళ్ళకు మరమ్మత్తుల నిమిత్తం కొంత గ్రాంటు కేటాయించినారు (సుమారుగా విజయవాడ నగరపాలక సంస్థ స్కూళ్ళకు 75 లక్షలు గ్రాంటు కేటాయించినారు) అని రాష్ట్ర విద్యా శాఖ అధికారుల ద్వారా తెలిసినది. ఆ గ్రాంటుల ద్వారా బోయపాటి శివ రామ కృష్ణయ్య హై స్కూల్ లోని 8, 9,10 తరగతి గదుల పై కప్పులను మరియు గదులను బాగు చేయించి స్కూల్ ఆవరణలోనికి వర్షపు నీరు రాకుండా మరియు నీరు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకొవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

47/586- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోని (విజయవాడ నగరపాలక సంస్థ క్రొత్త పార్కులు) లెట్రిన్స్ వీధిలో విద్యుత్ దీపాలు లేకపోవుట వలన ప్రజలు అసౌకర్యానికి గురౌచున్నారు. కావున కొల్లి దారాసింగ్ గారి ఇంటి వద్ద (డోరు నెం.36-8-46/50) మరియు వణుకూరు భూషణం గారి ఇంటి వద్ద (డోరు నెం.36-8-46/11) రెండు విధ్యుత్ స్తంభాలు నిర్మించి వాటికి రెండు వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

48/587- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేట నెహ్రూనగర్‌లోని దాసరి సుందరరావు వీధిలో మానికొండ శ్రీరాములు ఇంటి వద్ద వీధి లైటు (విధ్యుత్ దీపం) లేకపోవుట వలన ప్రజలు అసౌకర్యానికి గురౌచున్నారు. కావున ఒక విధ్యుత్ పోల్ మరియు లైటు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

49/588- 18వ డివిజన్‌లోని బోయపాటి శివరామ క్రిష్ణయ్య హై స్కూల్ తరగతి గదులకు ప్రక్కన ఉన్న సెప్టిక్ ట్యాంక్ మరియు లెట్రిన్స్ ద్వారా దుర్వాసన వలన, దోమల వలన విద్యార్థిని, విద్యార్థులు తరచు అనారోగ్యాల బారిన పడుచున్నారు. కావున తక్షణమే సెప్టిక్ ట్యాంక్‌ను పూడ్చివేసి దానికి

ప్రత్యామ్నాయముగా స్కూల్ గేటు దగ్గరగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి స్కూల్ మరుగు దోడ్లను కలపవలసినదిగా కోరుచూ, ప్రతి రోజు మరుగు దోడ్లను స్కూల్ టైమింగ్స్‌లో శుభ్రపర్చుటకు ఒక ఉద్యోగిని శాశ్వత ప్రాతిపదికన నియమించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

50/589- 18వ డివిజన్‌లోని న్యూ గిరిపురం కామ్రేడ్ నాగి రెడ్డి వీధిలో నాలుగు రోడ్ల సెంటర్ (కూడలి) నందు గల విధ్యుత్ స్తంభమునకు (పోల్ నెం.151/31) యస్.వి.ల్యాంప్ లేదా మెర్క్యూరి ల్యాంపును ప్రజల సౌకర్యార్ధం ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

51/590- 18వ డివిజన్‌లోని బోంగరాల మోసే వీధిలోని నందిగామ సైదులు గారి ఇంటి వద్ద గల విధ్యుత్ స్తంభమునకు ప్రజల సౌకర్యార్ధం ట్యూబ్ లైటు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

52/591- విజయవాడ నగరపాలక సంస్థలో కీలకమైన పౌర సంబంధాల శాఖ(పి.ఆర్.ఓ) పూర్తిగా వైఫల్యము చెందినది. ఆ విభాగములో నిబంధనల ప్రకారము బాధ్యతాయుతమైన అధికారులు ఎవరో, క్రింది స్థాయి సిబ్బంది ఎవరో అర్ధము కాని పరిస్థితి ఏర్పడింది. ఈ విభాగము ద్వారా ప్రజలకు గాని, ప్రజా ప్రతినిధులకు గాని సరైన సమాచారాలు ఏమీ అందడం లేదు. అందువలన ఈ విభాగమును సంస్కరిస్తూ ఆధునీకరించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

53/592- 3వ డివిజన్‌లో సున్నపు బట్టీల సెంటరు నుండి గుణదల సెంటరు వరకు ఉన్న కరెంటు స్తంభాలకు ట్యూబ్ లైట్లు ఉన్నవి. రాత్రి పూట సరైన వెలుతురు సరిపోవటం లేదు. కావున ఆ ట్యూబ్ లైట్ స్థానములో యం.వి.ల్యాంప్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

54/593- 3వ డివిజన్‌లో గల (1) క్రీస్తురాజపురం, (2) అరుల్‌నగర్, (3) విజయ్ నగర్ కాలనీ, (4) సున్నపు బట్టీల సెంటరు నందు కాలనీలలో రోడ్లకు గతములో పేర్లు ఏమీ లేవు. కావున సీరియల్ నెంబర్ల వారీగా యారో మార్కు దిమ్మలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఎస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

55/594- విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యపు చర్యల వలన నగరములో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతుండటంతో పాటు అపార్టుమెంట్లులో నివసిస్తున్న నివాసులు నష్టాలకు గురి అవుతున్నారు. నగరపాలక సంస్థ స్థలాలు ఆక్రమణలకు గురి అవుచున్నవి. కావున నగర ప్రణాళికా విభాగములోని నిర్లక్ష్యం విధానాల నుండి మార్పుచేసి నగర సర్వతోముఖాభివృద్ధికి రూపకల్పన జరిపే నగర ప్రణాళిక విభాగముగా చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

56/595- 18వ డివిజన్‌లో గల ఉడ్‌పేట, నెహ్రూనగర్, సిమెంట్ రోడ్డుగా పిలువబడుతున్న ఆ వీధికి "సిరిపురపు దేవ సహాయం గారి వీధి"గా (ఉడ్‌పేట ఒ.డి.ఎ. కమ్యూనిటీ హాలు దగ్గర నుండి మధుచౌక్ వరకు) నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

57/596- 18వ డివిజన్‌లో గల నెహ్రూనగర్ 1వ వీధికి డోరు నెం.36-8-56 నుండి 36-8-81 వరకు గల వీధికి "బి. యస్. జయరాజ్, ఎక్స్-యం.యల్.ఏ. గారి వీధి"గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

58/597- గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి పేరును, అజిత్‌సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ బ్రిడ్జికి యన్.టి.ఆర్. ఫ్లై-ఓవర్ బ్రిడ్జి అని పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

59/598- బహుళ ప్రయోజన క్రీడా మైదానముగా అభివృద్ధి చెందవలసిన ఇందిరాగాంధీ మునిసిపల్ క్రికెట్ స్టేడియం నందు అథ్లెటిక్స్ స్పోర్ట్సును ప్రోత్సహించుటకుగాను సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

60/599- 57వ డివిజన్ యల్.బి.యస్.నగర్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిటీ హాల్ మధ్యలో గల రోడ్డు గత వరదల వలన బాగా పాడైపోయినవి. మరియు వికలాంగుల భవన్ ప్రక్కన పార్కు రోడ్డు, రామాలయం రోడ్డు కట్ట వరకు, వికలాంగుల భవన్ రోడ్డు నుండి కట్ట వరకు రోడ్డును వెంటనే వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

61/600- 57వ డివిజన్‌లో పోలీసు స్టేషన్ వెనుక గల పాకిస్తాన్ కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైన్స్ లేక ఆ కాలనీ వాసులు చాలా బాధపడుచున్నారు. కావున వెంటనే సిమెంట్ రోడ్లు, డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

62/601- నగరపాలక సంస్థ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగు పర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/602- నగరములోని ఇళ్ళకు నీటి మీటర్లు పెట్టరాదని ప్రతిపాదించుచున్నాను.

64/603- ఆర్.సి.హెచ్. ప్రాజెక్టులో నడుపుతున్న వైద్య కేంద్రాల సిబ్బందికి ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని, ప్రాజెక్టు నిధులు ఆలస్యమైన యెడల జనరల్ ఫండ్ నుండి తాత్కాలికముగా వేతనాలు చెల్లించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

65/604- నగరములోని వివిధ ప్రాంతాలలోని కల్వర్టులు ఎత్తుగా ఉండి వాహన చోదకులకు, ప్రజలకు అసౌకర్యముగా ఉన్నందున, వాటిని గుర్తించి ఎత్తు తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/605- అజిత్‌సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ రద్దీ పెరిగినందున బ్రిడ్జి క్రింద డైవర్షన్ రోడ్లు వేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

67/606- అజిత్‌సింగ్ నగర్ వాంబే కాలనీ నుండి డాబా కొట్ల రోడ్డుకు వచ్చుటకు ఎక్సెల్ ప్లాంట్ ప్రక్క నుండి క్రొత్తగా రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/607- నగరములో గుర్తించిన మురికివాడలలోనే కాకుండా అన్ని ప్రాంతాలలో నివసిస్తున్న వారికి, ఆరు నెలలకు రూ.175/-లలోపు ఆస్థి పన్ను కలిగిన పేదలకు, తెల్ల కార్డు లేని యెడల రూ.2500/-లు డొనేషన్‌తో మంచినీటి వాటర్ ట్యాప్ కనెక్షన్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

69/608- న్యూ రాజరాజేశ్వరి పేట నందు 30 అడుగుల రోడ్లు - 6; 20 అడుగుల రోడ్లు - 3 నకు బి.టి.రోడ్లు వేయాలని ప్రతిపాదించుచున్నాను.

70/609- న్యూ రాజరాజేశ్వరి పేట జి.యస్.రాజు రోడ్డు నుండి తరలించిన కుటుంబముల వారికి కేటాయించిన 5 - 6 బ్లాక్‌లకు రబ్బీష్ రోడ్లు మరియు 10 అడుగుల రోడ్లకు సి.సి.డ్రైయిన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

71/610- 52వ వార్డు న్యూ రాజరాజేశ్వరి పేట దుర్గ గుడి మరియు మసీదు రోడ్డుకు ఒక వైపు డ్రైయిన్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే సి.సి.డ్రైయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

72/611- 52వ వార్డు న్యూ రాజరాజేశ్వరి పేట కేర్ అండ్ షేర్ స్కూల్ ఎదురు 40 అడుగుల రోడ్డును, పద్మావతి ఘాట్ పాకల దగ్గర నుండి తూర్పు వైపు మీరా ఇంటి వరకు సి.సి.రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వరరావు, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

73/612- 48వ డివిజన్ నందు ఈ క్రింది స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఎ) పెజ్జోనిపేట ఆర్.సి.యం.చర్చి దగ్గర,
బి) పెజ్జోనిపేట మసీద్ సెంటర్ దగ్గర నాలుగు వైపుల,
సి) పెజ్జోనిపేట, మంచాల వారి వీధి, ఆర్.సి.యం.స్కూల్ సెంటర్ దగ్గర నాలుగు వైపుల,
డి) సి.కె.రెడ్డి రోడ్డు, బాప్టిస్టు పాలెం, అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్డుకు ఇరు వైపుల,
ఇ) పెజ్జోనిపేట, పప్పుల మిల్లు సెంటర్‌లో తొలగించిన రైల్వే గేటు దిగువ ఇరు వైపుల,
ఎఫ్) ఖుద్దూస్ నగర్‌కు వెళ్ళే దారిలో సెంట్రల్ వేర్ హౌస్ ప్రారంభములో,
జి) ఖుద్దూస్ నగర్‌కు మసీద్ సెంటర్‌లో రోడ్డుకు ఇరు వైపుల,
హెచ్) ఖుద్దూస్ నగర్ ఎర్ర కట్ట బైపాస్ రోడ్డు దగ్గర స్పీడ్ బ్రేకర్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/613- సీతన్న పేట, పెజ్జోనిపేట, ఖుద్దూస్ నగర్, కేదారేశ్వర పేట, అయోధ్య నగర్ ప్రాంతవాసులను కలుపుటకు తొలగించిన రైల్వే బ్రిడ్జి స్థానములో ఆర్.సి.సి.వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

75/614- కార్పోరేటర్లకు, వారిని గుర్తించుటకు గుర్తింపు కార్డులు జారీ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

76/615– 9వ డివిజన్‌లోని ఈ క్రింది ప్రాంతాలలో వివిధ రోడ్లలో ట్యూబ్ లైట్లు మరియు స్తంభాలు అవసరమున్నచోట ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :
1) ఫన్ టైమ్స్ వెనుక రోడ్డులో .. 3; 2) మారుతీ కో–ఆపరేటివ్ కాలనీలో .. 10
3) ఆర్. ఆర్.గార్డెన్స్‌లో .. 5.

శ్రీ చెరుకూరి కృష్ణకుమార్, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:–

77/616– గోగినేని వారి వీధి చివర కాలువ ఒడ్డున 31–24–91 ఇంటి వద్ద గల రోడ్డులో 2 స్థంభములు వేసి వీధి దీపములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

78/617– 1) అనుమోలు శేషగిరి రావు వీధి చివర పోలుకు ట్యూబ్‌లైట్ ఏర్పాటు చేయవలసిందిగాను మరియు
2) కాలువ ఒడ్డున శేషగిరి రావు వీధి, ప్రకాశ రావు వీధి, గద్దె పూర్ణ చంద్ర రావు వీధి చివరన 3 స్తంభములువేసి వీధి దీపములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

79/618– సీతారామపురం (పాత ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ రోడ్డు) పింగళి వెంకయ్య గారి వీధి చివర 2 స్థంభములు వేసి 3 ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

80/619– కాకాని నగర్‌లోని 7 క్రాస్ రోడ్లలో అదనముగా పోల్సువేసి వీధి దీపములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/620– కాటూరి వారి వీధి నుంచి అక్కుల తాతయ్య వీధికి పోవు దారిలో 2 స్థంభాలు, 2 లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

82/621– ప్రస్తుతం గవర్నమెంటు ప్రెస్ వరకు నడుపబడుతున్న '3' నెంబరు సిటీ బస్సును రామకృష్ణాపురంలోని పాత సత్యన్నారాయణ థియేటర్ వరకు పొడిగించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

83/622– సింగ్‌నగర్ ఫ్లై–ఓవర్ ఇరువైపుల వున్న ఫుట్‌పాత్‌లు పాడై పాదచారులు నడువటానికి ఇబ్బందిగా వుంది. ఈ ఫుట్‌పాత్‌లను రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

84/623– రామకృష్ణాపురంలోని అద్దంకి శ్రీరామ మూర్తి గారి తోట వెంబడి గల పడమర రహదారికి ఇరువైపుల నివసించుచున్న ప్రజల అభ్యర్థన మేరకు అంతర్జాతీయ కీర్తిగాంచిన ప్రముఖ సినీ, నాటక కళాకారులు, 'సంగీత విద్వాన్', 'నట కళా ప్రపూర్ణ' బిరుదాంకితులు ''శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి'' పేరును సూచిస్తూ ఈ వీధికి ''అద్దంకి శ్రీరామమూర్తి వీధి''గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

85/624– 19వ డివిజన్ పాపయ్య వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను ఏర్పాటు చేసినారు. కాని రోడ్డు నిర్మాణం చేయకపోవడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. కావున వెంటనే సిమెంటు రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**86/625–** **19**వ డివిజన్ నందు ఈ క్రింది వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్లు కొరకు రోడ్లు త్రవ్వడం వలన పాడైపోయినవి.

**1)** కాజా ముసలయ్య వీధి, **2)** దుర్గా ప్రసాద్ వీధి, **3)** బెల్లపు శోభనాద్రి లైబ్రరీ వీధి,
**4)** కాజా యలమందయ్య వీధి.

కావున పైన తెల్పిన వీధి రోడ్లు వెంటనే ప్యాచ్ వర్క్సు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**87/626–** **19**వ డివిజన్ నందు బెల్లపు శోభనాద్రి వీధి డివిజన్ నందు ప్రధానమైన ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ వీధిలో ట్యూబ్ లైట్లు కాంతి సరిపోవడం లేదు. తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. కావున ఈ క్రింది తెల్పిన కరెంటు స్తంభాలకి యం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**1)** కరెంటు స్తంభం నెం.**7/7; 7/19; 7/22, 142/42; 142/37,**
జడగం వారి వీధి నెం.14/13, ఇజ్జాడ అప్పలనాయుడు వీధి స్తంభం నెం.**11/55**
**2)** బి.వి.రామారావు హాస్పిటల్ దగ్గర కొత్త కరెంటు స్తంభమునకు యం.వి.ల్యాంపు వేయవలెను.
**3)** కాట్రగడ్డ వెంకట నారాయణ వీధిలో కొత్త కరెంటు స్తంభం + లైటు ఏర్పాటు చేయవలెను.

పైన తెల్పిన ప్రాంతాలలో యం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**88/627–** **19**వ డివిజన్ బెల్లపు శోభనాద్రి రోడ్డులో అనుపమ హోటల్ దగ్గర ఉన్న పబ్లిక్ ట్యాపుని అక్కడ ఎవరూ ఉపయోగించుకోవడం లేదు. నిరుపయోగంగా ఉన్నది. కాని స్మైల్ హాస్పిటల్ ప్రక్కన నిరుపేద కుటుంబాలకి చెందిన వారు మంచినీటి సప్లయి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే అనుపమ హోటల్ ప్రక్క పబ్లిక్ ట్యాపుని స్మైల్ హాస్పిటల్ వద్దకు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**89/628–** **19**వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో ఉన్న బోరింగ్ పంపులు పాడైపోయినవి. స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే బోరింగ్ పంపులు వెంటనే తగిన రిపేర్లు చేయుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**90/629–** యన్.యు.ఆర్.యమ్., ద్వారా నగరానికి గ్రాంటు వస్తున్నది. అందు నిమిత్తం నగరాభివృద్ధికి ప్లాన్ తయారు చేసినట్లుగా పత్రికలలో వచ్చినది. కావున సదరు యన్.యు.ఆర్.యమ్., పై చర్చించుటకు ప్రతిపాదిస్తున్నాను.

**91/630–** విజయవాడ నగరంలో ప్రజలు కళ్యాణ మండపాలలో వివాహం చేసుకోవాలంటే పోలీసు వారికి ఛార్జీల పేరిట డబ్బు చెల్లించాలని తెలియజేయుచున్నారు. ప్రజలపై ఇప్పటికే మోయలేని ఆర్థిక భారం పడటం వలన చితికిపోవుచున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి పోలీసు వారు వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలు రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**92/631–** **23**వ డివిజన్‌లో గరికపాటి వారి వీధిలో శ్రీరామూర్తి గారింటి ముందు అంటే శివశంకరపురం ఎలిమెంటరీ స్కూల్ ఎదురుగా వున్న పోల్‌ను ఆ యింటి గుమ్మాల ముందుంటంతో మొదటి అంతస్తులో నివాసముంటున్న వారికి కరెంటు వైర్లు తాకే స్థితి నెలకొని వుంది. అందువలన ఆ పోల్‌ను కొంచెం ప్రక్కకు షిఫ్టింగ్ – అదే స్థలం చివరకు ఆ పోల్‌ను షిఫ్టింగ్ చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా

ప్రతిపాదిస్తున్నాను. (పోల్‌నెం.9/39, డోర్‌నెం.41-5/1-4).

అదే విధంగా కోదండ రామాలయం వీధిలో నున్న పన్నుల వసూలు కేంద్రం ప్రక్కనే వున్న కరెంట్ పోల్ అనవసరం కాబట్టి ఆ పోల్‌ను తొలగించాల్సిన అవసరం వుంది. అంతకు ముందున్న ఐరన్ పోల్ ప్రక్కనే సిమెంట్ పోల్‌ను పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన సందర్భంలో పాత ఐరన్ పోల్‌ను తొలగించలేదు. కాబట్టి అనవసరంగా వున్న ఐరన్ పోల్‌ను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను. (పోల్‌నెం.12/3, డోర్‌నెం.41-5-4/1).

**93/632-** 23వ డివిజన్ పరిధిలో 21 చోట్ల కరెంటు పోల్స్ వున్నాయి. కానీ వాటికి ట్యూబ్ లైట్ ఫిటింగ్స్ లేవు. ఆయా వీధుల్లో వున్న 21 కరెంటు స్థంభాలకు ట్యూబ్ లైట్లు బిగించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**94/633-** ఎస్.వి.ల్యాంపులు, ఎం.వి. ల్యాంపులు రిపేరుకు గురైన చోట్ల వాటికి మరమ్మత్తులు చేపట్టి 'బల్బు' పోయినట్లయితే మార్చే స్థితి కూడా లేకుండా వుంది. కొత్తవి లైట్లు వస్తున్నాయని ఊరిస్తున్నారే తప్ప ఇంత వరకు లైట్లు కొనుగోలు చేసిన స్థితి కనిపించుట లేదు. కావున తక్షణం కొనుగోలు చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**95/634-** 23వ డివిజన్‌లో కొన్ని చోట్ల కరెంటు పోల్స్ చాలా కాలం క్రితం వేసినవి కావడం, ఐరన్ పోల్స్ మరియు సిమెంట్ పోల్స్ రెండూ కూడా తుప్పుపట్టి పడిపోయేందుకు సిద్ధంగా వున్నవి. పైనున్న కనెక్షన్స్‌కు వేలాడదీసినట్లుగా వున్నవి. ఒక మోస్తరు గాలి వీచినా పోల్స్ ఊగుతూ ఆ ప్రాంత నివాసుల్ని భయాందోళనకు గురి చేస్తున్నవి. వాటి వివరాలు ఈ క్రింద పొందుపరుచున్నాను :

1) కల్పనా ప్రింట్స్ రోడ్డు చివర 41-20/5-41 ఏరియాలో పోల్‌నెం.13/55
2) సుబ్బరాయ నగర్ మెయిన్ రోడ్డులో 41-20/3-34 ఏరియాలో ట్రాన్స్‌ఫార్మర్‌కు వున్న పోల్స్.
3) వల్లూరి వారి వీధిలో 12/77వ నెంబరు పోల్
4) గరికపాటి వారి వీధి (ఎలిమెంటరీ స్కూలు రోడ్డు)లో పోల్‌నెం.9/41
5) కోదండ రామాలయం వీధిలో 41-5-4/1 ఏరియాలో పోల్‌నెం.12/3
6) గరికపాటి వారి వీధిలో పోల్‌నెం.9/45

పైన పేర్కొన్న పోల్స్‌ను మార్చివేసి, వాటి స్థానములో కొత్త పోల్స్ వేయించేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టవల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

**96/635-** నగరంలో మంచినీటి మెయిన్ లైన్స్ ఎక్కువ ప్రాంతాలలో డ్రైయినేజీలో వుండటంతో త్రుప్పుపట్టి స్వల్ప కాలంలోనే దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న, పాడైపోయిన ఆ లైన్ల నుండి సరఫరా అగుచున్న మంచినీరు కాలుష్యానికి గురవడంతో అనారోగ్యం పాలుగావలసి వస్తుంది. కావున, ఆ విధంగా పాడైపోయిన, దెబ్బతిన్న మంచి నీటి లైన్లను గుర్తించి తక్షణం ఆ మంచినీటి లైన్లను మార్చివేసి కొత్త లైన్లు వేసేందుకు తగు చర్యలు తీసుకోవల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

**97/636-** 23వ డివిజన్ పరిధిలో వున్న తారకరామా నగర్‌లో మెట్లు, మంచినీటి బోర్లు, రోడ్డు ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించి తగు చర్యలు తీసుకోవల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>మెట్లు నిర్మించాల్సిన ప్రాంతములు</u> :- 41-1/14-535 బాబూరావు ఇంటి వద్ద
41-1/14-702 వి.గురవయ్య ఇంటి వద్ద
41-1/14-598 ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు తిన్నగా

**41-1/14-599** మసీదు రోడ్డు చివర,
కమ్యూనిటీ హాలు రోడ్డు చివర.

బోర్డు వేయాల్సిన ప్రాంతములు:- **41-1/14-599, 41-1/14-702,**
**41-1/14-720, 41-1/14-709** డోర్ నెంబర్ల వద్ద.

రోడ్డు ఎక్స్‌టెన్షన్:- **41-1/14-539, 41-1/14-551** రోడ్డు పొడిగించాలి.

**98/637-** **23**వ డివిజన్‌లో సుబ్బరాయ నగర్ చివర లైన్‌లో కరెంటు పోల్ లేక ఆ ప్రాంతవాసులు ఇబ్బంది పడుచున్నారు. విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలన్నా దూరాన వున్న పోల్ నుండి తీసుకోవల్సి వస్తుంది. వి.యం.ఆర్. యు.పి. స్కూలు వెనుక వైపు వున్న ''రోడ్డు'' కావడంతో పోల్ అవసరం వుంది. కావున **41-20/8-13** డోర్ నెంబరు ఏరియాలో క్రొత్తగా కరెంటు పోల్‌ను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

**99/638-** నగరంలో వివిధ స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షించి క్రమబద్ధం చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది. ఇటీవల దర్శిపేట హెల్త్ సెంటర్‌కు సంబంధించి వెలుగులోకి వచ్చిన వాస్తవాలు పరిగణనలోనికి తీసుకొని మొత్తం హెల్త్ సెంటర్ల స్థితి గతులను పరిశీలించడం ద్వారా తగు చర్యలు చేపట్టాల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ మోహన రావు, **24**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**100/639-** **24**వ డివిజన్ రాజీవ్ గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్టు ప్రక్కన వున్న రాజీవ్ గాంధీ కాలనీ నివాసస్తులు కరెంటు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున వెంటనే **10** కొత్త కరెంటు స్థంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

101/640-విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయాలలో ప్రజల సమస్యలపై సంభందిత సిబ్బంది మరియు అధికారులను కలుచుటకు వచ్చినప్పుడు ప్రజలు అసౌకర్యము కలుగకుండ చూడవలసిన బాధ్యత మనపై ఉన్నది. కానీ ప్రధాన కార్యాలయము మరియు సర్కిల్-I, సర్కిల్-II మరియు సర్కిల్-III విభాగములలో ఉన్న కార్యాలయములలో సూపరింటెండెంట్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ వద్దకు సమస్యలపై చర్చించుటకు వచ్చిన ప్రజలు కుర్చోనుటకు కుర్చీలు (ఛైర్స్) లేకపోవుట వలన చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున అన్ని విభాగాలలో ప్రజల సౌకర్యార్ధము కుర్చీలు వేయించవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

102/641- 59వ డివిజన్ నందు ప్రజాశక్తి నగర్, యన్.యస్.సి.బోస్ నగర్ నందు కరంటు లైట్లు లేక పోవుటం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది ప్రాంతాలలో కొత్త కరంటు స్తంబాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసి వున్నది.

1. ప్లాట్ నెం. 1794 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,

2. ప్లాట్ నెం. 1087 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
3. ప్లాట్ నెం.6 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
4. ప్లాట్ నెం. 505 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
5. ప్లాట్ నెం. 1802 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
6. ప్లాట్ నెం. 2021 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
7. డోరు నెం.77-92-22 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
8. డోరు నెం.77-100-7 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
9. డోరు నెం.77-111-10 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
10. ప్లాట్ నెం. 627 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
11. ప్లాట్ నెం. 1108 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,

పైన తెల్పిన కొత్త స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

103/642- 59వ డివిజన్ నేతాజీ సుభాస్ చంద్ర బోస్ నగర్ మెయిన్ రోడ్డులో సెంటర్ డివైడర్ నిర్మాణము జరిగినది. కాని లైటింగ్ ఏర్పాటు చేయక పోవుట వలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. కావున డివైడర్ సెంటర్ లైటింగ్‌ని భవానీ బార్ నుండి కండ్రిక సుబ్బయ్య కుంట వరకు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

104/643- 59వ డివిజన్‌లోని కుందా వారి కండ్రిక పాత గ్రామ ప్రాంతములో ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజానీకం నివశిస్తున్నారు. వారికి ప్రభుత్వ హాస్పటల్ సౌకర్యం లేక పోవుట వలన మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున కండ్రిక గ్రామ ప్రాంతములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి, 51వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**105/644–** 51వ డివిజన్ అయోధ్య నగర్ నుండి ముత్యాలంపాడు వైపునకు వెళ్ళుటకు, అయోధ్య నగర్ నుండి ముత్యాలంపాడు శ్రీ అల్లూరి సీతారామరాజు కళ్యాణ మండపము మరియు ప్రస్తుతపు ట్రాఫిక్ పోలీస్ ఎ.సి.పి. గార్ల ఆఫీసు మధ్య ఒక వంతెనను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**106/645–** 51వ డివిజన్ ప్రాంతములోవున్న అన్ని ప్రదేశములలో భూగర్భ మురుగు నీటి పారుదల సౌకర్యమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

107/646- 45వ డివిజన్‌లోని ఈ దిగువ ప్రదేశములలో ఎస్.వి.లాంప్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. వి.వి.నరసరాజు రోడ్డు, ఏలూరు కాలువ, 2వ వంతెన (పప్పులమిల్లు చివర)
   శ్రీ జై వీర హనుమాన్ ఆర్క్ వెల్డింగ్ వర్క్సు దగ్గర ఉన్న పోల్‌కు, పోల్ నెం.125/35.
2. 45వ డివిజన్‌లో నేతాజి రోడ్డు, 1వ లైను, గద్దె వెంకట్రామయ్య నగరపాలక సంస్థ పార్కు దగ్గర.
3. బావి రోడ్డు, కాలి నడకన రైలు పట్టాలు దాటే దగ్గర, కళ్యాణమండపం రోడ్డు, పోల్ నెం.125/89.
4. పార్కు రోడ్డులో గల పోల్ నెం.124/59.
5. వి.వి.నరసరాజు రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర పోల్ నెం.124/16.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

108/647- 59వ డివిజన్‌లోని నేతాజీ సుబాస్ చంద్ర బోస్ నగర్ ప్రజాశక్తి నగర్ కట్ట మధ్య భాగము ప్రాంతము యువకులు, విద్యార్థులు ఎక్కువగా వున్నారు. వారికి వ్యాయామము, ఆటల నిర్వహణకు సరైన మైదానము లేక పోవుట వలన ఇబ్బంది పడుతున్నారు. కావున ఆ ప్రాంతములో వున్న నగరపాలక సంస్థ ఖాళీ స్థలం క్రీడా మైదానముగా కేటాయించి అభివృద్ధి పర్చుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

109/648- గత విజయవాడలో 50 డివిజన్లు వున్నప్పుడు వార్డుల ప్రకారం డోర్ నెంబర్లు వున్నవి. ఇప్పుడు ఆ డివిజన్లు **59** అయినవి. మీరు ఇప్పుడు వున్న వార్డు నెంబర్ల ప్రకారం డోర్ నెంబర్లు మార్పించగలరు. అదే విధముగా ప్రతి డివిజన్‌లో ప్రతి వీధి ముందు ఆ వీధి పేరు, ఆ వీధిలోని డోర్ నెంబర్లు కల్గిన సైను బోర్డులు విధిగా పెట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

110/649- 58వ డివిజన్ పాత రాజీవ్‌నగర్, రాధానగర్ నందు ఉన్న వీది సైడు డ్రైయిన్లు పూర్తిగా పాడైనవి. మురుగు నీరు సక్రమముగా ప్రవహించక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే పాత రాజీవ్‌నగర్, రాధానగర్‌లోని సైడు డ్రైయిన్లు అన్నియూ రిపేర్లు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

111/650- 58వ డివిజన్ ఏ.వి.ఎస్.రెడ్డి రోడ్డు డోరు నెం.77-64-1 వద్ద ఉన్న కల్వర్టుని రిపేర్లు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

112/651- 58వ డివిజన్ నందు రాధా నగర్, సుందరయ్య నగర్, పాత రాజీవ్ నగర్ నందు కరెంట్ లైట్లు లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది ప్రాంతాలలో కొత్త కరెంట్ స్తంబాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసి వున్నది.

1. సుందరయ్య నగర్ డోరు నెం.77-145/6-84వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
   సుందరయ్య నగర్ డోరు నెం.77-161-15 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
   సుందరయ్య నగర్ డోరు నెం.77-150-48 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
2. రాధానగర్ డోరు నెం.77-68-24 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
   రాధానగర్ డోరు నెం.77-70-9 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
3. పాత రాజీవ్‌నగర్ ప్లాట్ నెం.155 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
   పాత రాజీవ్‌నగర్ ప్లాట్ నెం.405 వద్ద కొత్త కరంటు స్తంభం మరియు లైటు,
4. సుందరయ్య నగర్ డోరు నెం.77-158/1-2A చర్చి రోడ్డు 3వ వైరు వేయాలి.
5. పాత రాజీవ్ నగర్ డోరు నెం.460 నుండి 469 వరకు 3వ వైరు వేయాలి.

పైన తెల్పిన ప్రాంతాలలో కొత్త స్తంబాలు మరియు లైట్లు, 3వ వైరు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

113/652- 37వ డివిజన్ మహంతీపురంలో ఈ దిగువ పేర్కొనబడిన డోరు నెంబర్సు వద్ద కొత్తగా విధ్యుత్తు స్థంబాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. దాసాంజనేయ వీధి డోరు నెంబరు 7-7-49,
   దాసాంజనేయ వీధి డోరు నెంబరు 7-7-54

2. జాడా పాపయ్య వీధి, డోరు నెంబర్స్ 7-5-44,
   జాడా పాపయ్య వీధి, డోరు నెంబర్స్ 7-5-40,
3. జమాల్ వీధి, డోరు నెంబర్ 7-4-25
   పైన తెలిపిన డోరు నెంబర్స్ వద్ద కొత్త కరెంట్ స్థంబాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

114/653- 45వ డివిజన్‌లోని ఈ దిగువ ప్రదేశములలో పబ్లిక్ ట్యాప్పు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. మధురానగర్ లోని సాయిబాబా కాలనీలో 17వ క్రాస్ రోడ్డు నందు డోరు నెంబరు 21-11-15-1/4 ఇంటి దగ్గర,
2. కొబ్బరి తోట రోడ్డులో,
3. రమాదేవి మునిసిపల్ స్కూల్ ఎదురు రోడ్డులో,
4. శ్రీ పి.సుబ్బారావు రోడ్డులో,
5. శ్రీ వి.వి.నరసరాజు రోడ్డులో డోరు నెం.21-9-38 ఇంటి దగ్గర,
6. పసుపు తోట 5వ లైనులో,
7. మల్లంపల్లి వారి (రాధ) వీధిలో శ్రవణం రాంబాబు ఇంటి దగ్గర.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

115/654- 18వ డివిజన్‌లోని ఈ వీధులలో నిత్యం ప్రతి రోజు అండర్ గ్రౌండ్ డ్రైనేజి బ్లాక్ అవటం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణమే బి.యస్.జయరాజు వీధి, కలపాల సుందరమ్మ వీధి, అంబేద్కర్ వీధి, సుదర్శనరావు చోరగుడి వీధి, నెహ్రూనగర్, క్రొత్త పాకల రోడ్డు, బాడవ పేట, జాన్ వీధిలో మరియు శాంతి నగర్ మూడవ వీధిలో ఆరు అంగుళాల పైపులు పాడై, మట్టితో పూడిపోయినందున ప్రజల సౌకర్యార్థం తొమ్మిది అంగుళముల పెద్ద పైపులు మార్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

116/655- 18వ డివిజన్‌లో న్యూ గిరిపురం పిన్నమనేని వారి వీధి, సులభ కాంప్లెక్స్ (పబ్లిక్ లెట్రిన్స్) హౌస్ కనెక్షన్స్‌కి డ్రైన్ లైన్ ఇవ్వడం వలన తరచూ డ్రైనేజి నిలిచిపోవుచున్నవి. కావున అక్కడ ప్రజలు ప్రతి రోజు ఇబ్బంది పడుచున్నారు.

సులభ కాంప్లెక్స్ (పబ్లిక్ లెట్రిన్స్) అండర్ గ్రౌండు డ్రైనేజి పైపులను 12 అంగుళాలు పెద్ద పైపులుగా వేసి మెయిన్ లైన్‌కి జిల్లా రాముల వీధి వరకు దగ్గరున్న మెయిన్ లైనుకు కలపవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

117/656- 18వ డివిజన్‌లోని పిన్నమనేని వారి వీధిలో ఇప్పటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేనందున ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకి గురవుచున్నారు. శిఖామణి సెంటర్ నుండి సలజా హాస్పటల్ మీదుగా మధు గార్డెన్స్ సులభ కాంప్లెక్స్ వరకు కొత్త లైను వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

118/657-ప్రజలకు, కార్పొరేటర్లకు అందుబాటులో వుండే విధముగా టౌన్ ప్లానింగ్, హెల్త్ విభాగాల మాదిరిగా ఇంజనీరింగ్ మరియు స్ట్రీట్ లైటింగ్ విభాగాల్ని కూడా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయములోనే ఉండే విధముగా ఏర్పాటు చేయాలని కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

119/658- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు రోడ్డు తూర్పు భాగములో వున్న మురుగు కాలువను రామాలయం గుడి నుండి కొండ్రూ బాబూరావు ఇంటి వరకు రీ-మోడలింగ్ పూర్తి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

120/659- గొల్లపాలెం గట్టు, 1) జోడు బొమ్మలు సందు కాలువలు మెట్లు రిపేర్లు, 2) జెండా చెట్టు వీధి-I,II కాలువలు మెట్లు రిపేర్లు, 3) అలేటి వారి వీధి నుండి టి.యస్.పి.వీధి వరకు కాలువలు రిపేరు, 4) మేకల వారి వీధి టి.యస్.పి. వీధి వరకు కాలువలు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

121/660- మహంతీపురం జమాల్ వీధిలో (సి.సి) రోడ్డు రిపేరు చెయ్యాలి. గొల్లపాలెం గట్టు, గూడేల పాపయ్య వీధి రోడ్డు (సి.సి). రీ-మోడలింగ్ చేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

122/661- నగరములో వున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు చేస్తున్న నీటి సరఫరా నిమిత్తం ఆయా ప్రభుత్వ శాఖలు నగరపాలక సంస్థకు చెల్లిస్తున్న మొత్తం మరియు చెల్లించాల్సిన బకాయిల్ని వసూలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

123/662- 23వ డివిజన్‌లోని సత్యం గారి హోటల్ సెంటర్‌లో "యూరినల్స్" (నిత్యం వాటర్ సప్లయి వుండే రీతిలో)ను నిర్మించాల్సిందిగా ప్రతిపాదించడమైనది. గతములో చాలా కాలం క్రితం వున్న యూరినల్స్ వాటర్ సప్లయి లేక పోవడంతో పాడైపోయి ఉనికిలో లేకుండా పోయినవి. కావున జన సమర్ధముగా వుండే ఆ ప్రాంతములో "యూరినల్స్" నిర్మించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి తాడి శకుంతుల, మేయరు గారి ప్రతిపాదన:-

124/663- 7వ డివిజన్ నందు కొండ ప్రాంతమందు చాలా మంది పేద ప్రజలు వున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రయివేటు హాస్పిటల్‌కు వెళ్ళి చికిత్స చేయించుకోగల స్తోమత లేనివారు గనుక ఎక్కువగా మన నగరపాలక సంస్థకు చెందిన బోయపాటి మాధవ రావు గ్రంధాలయము, బందెల దొడ్డి ప్రక్కన వున్న ఆయుర్వేద హాస్పిటల్‌ను ఆశ్రయించడం జరుగుతోంది. కానీ అక్కడ ప్రసూతి సదుపాయములు లేనందున ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున సదరు ఆయుర్వేద హాస్పిటల్‌ను ప్రసూతి కేంద్రముగా అప్ గ్రేడ్ చేయవలసినదిగా మరియు తగిన సిబ్బందిని పెంచి ఆసుపత్రికి కావలసిన రూములను మరియు పరికరాలను ఇతర వసతులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోళ్ల సుధారాణి, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

125/664- 32వ డివిజన్‌లోని రాయప్రాజు వీధి, ఈద్గమహల్ వీధి, బంగారయ్య కొట్టు వీధి, సాధు జాన్ వీధి మొదలైన ప్రాంతములలో కరంటు స్థంభాలు, ట్యూబ్ లైట్లు లేనందున స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పదుర్కొనుచున్నారు.
డోరు నెం. 4-3/1-169, డోరు నెం.4-3/1-173, డోరు నెం.4-1/5-7,
డోరు నెం. 4-3/2-16బి, డోరు నెం.4-3/2-16డి, డోరు నెం.4-3/2-16సి.
పైన తెలిపిన డోరు నెంబర్ల వద్ద కొత్త స్థంభాలు, లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

126/665- 32వ డివిజన్ ఆంజనేయవాగు బ్రహ్మం గారి మఠం చర్చి రోడ్డు నుండి కొత్తకొండ క్రిష్ణ ఇంటి వరకు సి.సి.డ్రైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

127/666- 32వ డివిజన్ రాయప్రాజు వీధిలో తమ్మిన పోతురాజు కళ్యాణ మండపం వెనుక భాగమున పోలవరపు వెంకట ముత్యాలు ఇంటి నుండి నల్ల చిన్ని ఇంటి వరకు సి.సి.రోడ్డు, డ్రైయిన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

128/667- 32వ డివిజన్ ఆంజనేయ వాగు కాయల అప్పారావు ఇంటి నుండి బాయిన పోలయ్య ఇంటి వరకు సి.సి.రోడ్డు మరియు డ్రైయిన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

129/668- 32వ డివిజన్ ఆంజనేయ వాగు వరికుప్పల నాగేశ్వరరావు ఇంటి నుండి కొమ్మరి ఎరకయ్య ఇంటి వరకు సి.సి.మెట్లు, డ్రైన్‌లు, ల్యాండింగ్‌లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలి, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ పశ్చిమ నియోజక వర్గ సభ్యులు మరియు ఎక్స్ ఆఫిషియో మెంబరు గారి ప్రతిపాదన:-

130/669-నగరములో వస్త్రలత సమీపములోని ముస్లింల స్మశాన వాటిక, ఏలూరు రోడ్డులోని కొత్త వంతెన సమీపములోని గోరీల దొడ్డి, గోపాల రెడ్డి రోడ్డు (చెట్ల బజార్) లోని గోరీల దొడ్డిల ప్రహరీ గోడలు ఎత్తు లేనందు వలన బయట నుండి చెత్త వేయుట వలన అపరిశుభ్రముగా ఉంటున్నవి.
అదే విధముగా కాంతివంతమయిన దీపములు లేనందువలన రాత్రి సమయములో చీకటిగాను, ఇబ్బందికరముగా ఉంటున్నది.
కావున తక్షణమే పైన పేర్కొనబడిన స్మశాన వాటికలకు కార్పొరేషన్ అధికారులు తక్షణమే ప్రహరీ గోడల ఎత్తు పెంచుతూ, హై మాస్ట్ దీపములు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

131/670-రాజీవ్ గాంధీ పార్కు ఎదురుగా కృష్ణా కట్టపై 1998లో ప్రారంభించిన "స్వాతంత్ర్య సంగ్రామ దృశ్య సదనం" నిర్మాణం ఏడు సంవత్సరములు గడిచినా, పలుమార్లు కార్పొరేషన్ తీర్మానాలు చేసినా, ఇంకా పూర్తి కాకపోవడం పట్ల నగరపాలక సంస్థ తీవ్ర

విచారాన్ని, అసంతృప్తిని కలిగిస్తుంది. ఈ కాలములో దాదాపు 100 కోట్లు రూపాయల వ్యయంతో పలు పథకాలు, కార్యక్రమములు నిర్వహించబడినా, నగరములోని దాతలు రూ.7 లక్షలు విరాళం ఇచ్చినా, మరికొన్ని లక్షలతో పూర్తియే దేశభక్తియుత కార్యక్రమము వెనుకబడటం దురదృష్టకరం.

ఆ పథకం పూర్తి అగుటకుగాను, యుద్ద ప్రాతిపదికపై దిగువ పనులు వెంటనే పూర్తిచేయాలని, వీలైతే 2006 జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవము నాటికి పూర్తి చేయాలని కోరుతున్నాను

1. ప్రహరీగోడ, 2. సందర్శకులకు అవసరమైన టాయిలెట్, మంచినీరు,
2. అనువైన విద్యుద్దీకరణ, 4. పెయింటింగ్,
5. స్వాతంత్ర్య సంగ్రామ ముఖ్య ఘట్టాల చిత్రీకరణ, 6. భవనం చుట్టూ ఉద్యానవనం,
7. సందర్శకుల విశ్రాంతికి సిమెంటు బల్లలు వగైరా, 8. లైట్ మ్యూజిక్ ప్రసారానికి మైక్ సిస్టమ్ ఏర్పాటు, 9. ఆకర్షణీయముగా మెయిన్ గేటు ఏర్పాటు.

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

132/671-ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం మల్టిపర్పస్‌గా స్టేడియముగా ఇప్పటి వరకు ఉండగా, కేవలం క్రికెట్ ఆట స్టేడియముగా ఉండాలని తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకొని మల్టిపర్పస్ స్టేడియముగా అన్ని ఆటలకు అనుమతించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**133/672**-కార్పొరేషన్ చట్టం ప్రకారం నగరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులపై పన్ను బదులు ఇచ్చే గ్రాంటులకు ప్రతి అయిదు సంవత్సరములకు ఒకసారి సవరించాలని నిర్దేశించింది. నగరపాలక సంస్థ అనేకసార్లు తీర్మానాలు చేసినా, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం. గత **20** సంవత్సరాల క్రితం నిర్ణయించిన గ్రాంటునే ఈనాడు కూడా ఇవ్వడం ఏమాత్రం సమంజసంగా లేదు. నగరంలో భవన యజమానులు చెల్లించే ఆస్తి పన్నును పలుసార్లు రివైజు చేస్తున్న పద్దతిలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులపై కూడా రివైజ్ కావాలి.

ఈ మధ్య కాలంలో అనేక శాఖల కార్యాలయాలు బాగా పెరిగిపోయాయి. అందుచే గతంలో నిర్ణయించిన గ్రాంటుని ఈనాటి పరిస్థితికి అనుగుణ్యంగా పెంచాలని, అందుకొరకు చట్టంలో చెప్పినట్టు ఒక 'పర్సన్' ను నియమించాలని అతడు రూల్స్ ప్రకారం పరిశీలించి నిర్ణయించే పన్నును ప్రభుత్వం అంగీకరించి దానిని గ్రాంటు రూపంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

**134/673- 2002-2003** సంవత్సరంలో ఏ.పి. ట్రాన్స్‌కో (విద్యుత్) వారు విద్యుత్ వినియోగదారులపై పెను భారంగా టారిఫ్‌లు పెంచారు. తత్ఫలితంగా విజయవాడ నగరపాలక సంస్థ పై అదనంగా టారిఫ్‌కు కోట్ల భారం పడింది. నగరపాలక సంస్థ వినియోగించే విద్యుత్ ముఖ్యంగా మంచినీటి సరఫరాకు, భూగర్భ మురుగునీటి పథకాలకు వినియోగించడం జరుగుతుంది. వీధి లైట్లకు మినహాయించి మంచి నీటి, భూగర్భ డ్రైనేజికి వాడే కరెంటుకు హెచ్.టి. ఛార్జీలు విధించడంతో నగరపాలక సంస్థకు పెనుభారం పడింది. గ్రామ పంచాయితీలలో మంచినీటి పథకాలకు వినియోగించే విద్యుత్‌కు విధించుచున్న ఛార్జీల మాదిరిగా నగరాలు, పట్టణాలలో కూడా విధిగా భారాన్ని తగ్గించాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా ఇంత వరకు ఫలితం దక్కలేదు.

ఈ సంవత్సరంలో కురిసిన అమిత వర్షాల వల్ల అన్ని రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా వుండి జల విద్యుత్ ఉత్పత్తి బాగా పెరిగిన పరిస్థితులలో ట్రాన్స్‌కో వారికి ఉత్పత్తి వ్యయం బాగా తగ్గిందని అధికార వర్గాలు ధృవీకరిస్తున్న ఈ సమయంలోనైనా కనీసం మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి

పథకాలకు వినియోగించే విద్యుత్‌కు పంచాయితీలవలె అతి తక్కువ కాకుండా కనీసం గృహాలకు వర్తింప చేస్తున్న టారిఫ్‌ను అమలు జరపాలని పి. ఆర్.సి. వల్ల జీతభత్యాల భారం మరల నగరపాలక సంస్థలపై పడిన అదనపు భారాన్ని కూడా దృష్టిలో వుంచుకొని నగరపాలక సంస్థకు తక్కువ టారిఫ్‌ను అమలుచేసే విషయం సానుభూతితో ఆమోదించాలని కోరుతూ ప్రతిపాదన.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

135/674-19వ డివిజన్ నందు ఉన్న కొన్ని వీధులలో సైడ్ డ్రైయిన్లు లేకపోవడం వలన మురుగు నీరు రోడ్లపై ప్రవహించటం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది వీధులలో సైడు డ్రైయిన్లు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) బోయపాటి వారి వీధి నందు సైడు డ్రైయిన్లు నిర్మాణము చేయాలి.
2) నర్సింహనాయుడు వీధి నందు సైడు డ్రైయిన్లు నిర్మాణము చేయాలి.
3) గోదిందరాజులు నాయిడు వీధి సైడు డ్రైయిన్లు నిర్మాణం చేయాలి.

పైన తెల్పిన వీధులలో సైడు డ్రైయిన్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

136/675-43వ డివిజన్ బావాజీపేటలోని 2వ లైను మొదలుకొని 5వ లైను, మరియు చర్చి వీధి వరకు గల అన్ని రోడ్లలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ప్రతి రోజు పొంగుచున్నది. కావున ఆ డ్రైనేజీలన్నింటినీ ''జెట్'' మిషన్‌తో క్లీను చేసిన యెడల తాత్కాలికముగానైనా కొంత వరకు సమస్య తీరుతుంది. 4వ లైను సాంబమూర్తి రోడ్డు నుండి స్టేషన్ రోడ్డు కలుపు మూల మీద అండర్ గ్రౌండ్ డ్రైయిను ఓపెన్ డ్రైన్‌కి కలిపియున్నారు. కావున వీటిని అన్నింటినీ యుద్ధ ప్రాతిపదికపై బాగుచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

137/676-స్థానిక 18వ డివిజన్‌లో గల స్లమ్ ఏరియా అయినటువంటి గిరిపురం, న్యూ గిరిపురం, బాడవపేట, ఉడ్‌పేట, నెహ్రూ నగర్, ఏరియాలో ఐ.ఎల్.సి.ఎస్., స్కీమ్‌లో కట్టినటువంటి మరుగుదొడ్లకు ఇప్పటి వరకు పన్ను విధించలేదు. కావున తక్షణమే వాటికి పన్ను విధించి నగరపాలక సంస్థ ఆర్థికాభివృద్ధికి మెరుగుపరచగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

138/677-నగరంలోని అన్ని డివిజన్లలో కరెంటు వైర్ల క్రింది భాగంలో ఎవిన్యూ ప్లాంటు్స ఎత్తుగా పెరిగినవి. వాని కొమ్మలు గాలికి కరెంటు వైర్లుకి తగిలి తరచూ కరెంటు రవ్వలు పడుచున్నవి. కావున స్థానిక పూరిపాకల వారు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. కావున వెంటనే కరెంటు వైర్ల క్రింద వున్న చెట్టు కొమ్మలు తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

139/678- 36వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ ఆబోతు అప్పన్న పాకల నివాసస్తులు గత 50 సంవత్సరాల నుండి స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని షుమారు 50 కుటుంబాల వారు ఉన్నారు. వారికి ఇంటి పట్టాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున, ఆబోతు అప్పన్న పాకల నివాసస్తులకి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ప్రతిపాదించడమైనది.

140/679-36వ డివిజన్ నందు ఆరు పంపుల బావి నుండి స్థానిక ప్రజలు వాటర్ ఉపయోగించడం జరుగుతుంది. ఇటీవలి కాలంలో ఆ బావి పూడికలు తొలగించడం లేదు. కావున పూడికలు తొలగించవలసినదిగాను ఆ బావిపై మలిన పదార్థములు బావిలో పడిపోవకుండా దానిపై ఐరన్ మెష్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎస్.పి. గ్రిటన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

141/680-స్థానిక 18వ డివిజన్‌లోని నెహ్రూ నగర్ క్రాస్ రోడ్డుగా పిలువబడే ఈ వీధికి డోర్‌నెం.36-8-59 కటివరపు పత్తు ఇంటి దగ్గర నుండి డోర్‌నెం.36-8-50 కలపాల రాజు ఇంటి వరకు ఈ వీధికి 'కలపాల సుందరమ్మ వీధి'గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

142/681- 18వ డివిజన్ పిన్నమనేని వారి వీధిలో శిఖామణి సెంటర్ నుండి జిల్లా రాములు వీధి డ్రైనేజి మెయిన్ లైన్ వరకు 9 అంగుళాల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పెద్ద పైపులు వేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించు చున్నాను.

143/682- 18వ డివిజన్‌లోని న్యూ గిరిపురం స్టేడియం రోడ్డులోని తరిమెళ్ళ నాగిరెడ్డి వీధి నుండి మందా జోసెఫ్ వీధి వరకు 9 అంగుళాల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పెద్ద పైపులు వేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించు చున్నాను.

144/683- స్థానిక 18వ డివిజన్‌లో ఉడ్‌పేటలోని మూడవ రోడ్డు మెట్ల బజారుగా పిలువబడే రోడ్డుకి (డోర్ నెం.40-7-23) రాజేంద్ర ఇంటి దగ్గర నుండి ఆదిమండ్ల మోషె గారి ఇంటి డోర్‌నెం.36-1-20 వరకు ఈ రోడ్డుకు శ్రీ బోడా వెంకటేశ్వర రావు వీధిగా నామకరణం చేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

145/684- స్థానిక 18వ డివిజన్ న్యూ గిరిపురంలోని ఇందుపల్లి జయరాజు వీధి, బొడ్డు సుందర రావు వీధి, ఢిల్లీ కోటమ్మ వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోని 6 అంగుళాల పైపులు పాడవటం మూలానా తరచు ప్రజలకు అసౌకర్యం కలుగుచున్నది. కావున ప్రజల సౌకర్యార్థం 9 అంగుళాల పెద్ద పైపులు వేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

146/685- స్థానిక 18వ డివిజన్ న్యూ గిరిపురంలోని బొప్పూరి పురుషోత్తం వీధి, దుర్గం సత్యం వీధి, చిలకా ప్రసాద్ రావు వీధులలో గత 30 సంవత్సరముల క్రితం వేసిన 6 అంగుళాల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపులు పాడవటం మూలానా ప్రజలు తీవ్రమైన ఇబ్బందికి గురవుచున్నారు. కావున 9 అంగుళముల పెద్ద డ్రైనేజి పైపులు వేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

147/686- 18వ డివిజన్‌లోని జక్రయ్య వీధి, కొండయ్య వీధి (బాడవ పేట) 35 సం.ముల క్రితం 6 అంగుళాల డ్రైనేజి పైపులు వేయటం మూలానా పైపులు బాగా దెబ్బతిని మట్టితో పూడుకొనిపోయి తరచు బ్లాకు అగుచున్నవి. కావున పాత పైపులు తీసివేసి క్రొత్త పైపులు వేయవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

148/687- 53వ డివిజన్ పరిధిలోని అనేక ఏరియాల్లో కరెంటు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రింది ఏరియాల్లో కరెంటు స్తంభములను ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను : మధ్య కట్ట విజయ దుర్గా నగర్‌లోని కొబ్బరి తోటలో చుక్కమ్మ గారి ఇంటి వద్ద, దేవాలి శ్రీనివాస రావు ఇంటి వద్ద, గంటా కుమారి గారి ఇంటి వద్ద మరియు దుర్గ గారి ఇంటి వద్ద స్థంభములు వేయించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

149/688- 53వ డివిజన్ పరిధిలోని ఈ క్రింది ఏరియాలలోని కరెంటు పోల్స్‌కు లైట్లను అమర్చవలసిందిగా పోల్స్‌ను మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను :

1) సింగ్ నగర్ లెనిన్ సెంటర్ నుండి దేవి నగర్ వైపు వెళ్ళే రోడ్డులో రెండు కరెంటు పోల్స్‌కు లైట్లు వేయాలి. మరియు 131/162 పోల్‌ను మార్చనందున లూజుగా వున్న ఈ పోల్ వైర్లు గాలి వీచినప్పుడు ఇంటి మీద పడుతున్నాయి. కరెంటు ఎర్త్ అవుతుంది. కనుక 131/162 పోల్‌ను

వెంటనే మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

2) సింగ్ నగర్ 7వ బ్లాక్‌లోని **131/27** పోల్ కిరువైపుల వున్న చెట్లు కొట్టించవలసిందిగా కోరుతున్నాను.

3) బ్లాక్ నెంబరు 7లోని **131/28** పోల్ తుప్పుపట్టి విరిగిపోయేటట్లుగా వుంది. ఈ పోల్‌ను మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

4) బ్లాక్ నెంబరు 21లోని **131/153** పోల్‌కు **131/154** పోల్‌కు మధ్యలో కొత్త పోల్‌ను వేశారు. లైట్ వేయలేదు. ఈ స్థంభంనకు లైట్ వేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

5) సింగ్‌నగర్ బ్లాక్ నెం.19లో పోల్ నెంబరు: **132/3, 132/7**కు మధ్యలో కరెంటు పోల్ వేయాలి.

6) బ్లాక్ నెం.23లో **132/30** పోల్‌కు లైటు వెలగడం లేదు. కనుక పరిశీలించి లైటు వెలిగేలా చూడాలి.

7) బ్లాక్ నెం.69లో **133/30** పోల్‌ను మార్చాలి.

8) బ్లాక్ నెం.67లో **132/44** లైటు వెలగడం లేదు. వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

9) బ్లాక్ నెం.30లో **131/162** పోల్ మార్చాలి.

డివిజన్‌లో అన్ని ప్రధాన కూడలిలలో యం.వి.ల్యాంప్స్, యస్.వి.ల్యాంప్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**150/689-** ఊర్మిళా నగర్ గర్రె అప్పారావు వీధిలో డోర్ నెం.**76-16-95** దగ్గర ఒక్క కరెంటు స్తంభంతోపాటు వీధి లైటు ఏర్పాటు చేయాలి.

**151/690-** రోటరీ నగర్ చివరన వున్న సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ దగ్గర రెండు కరెంటు స్తంభాలతోపాటు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బోయి సత్యబాబు, **37**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**152/691-** నగరంలోని వివిధ డివిజన్‌లో వున్న నగరపాలక సంస్థ పాఠశాల లందు మధ్యాహ్నం భోజనం పథకం అమలు కొరకు వంట సామగ్రి నిత్యావసర వస్తువులు భద్రపర్చుకొనుటకు మరియు వంట చేయుటకు అవసరమైన కిచెన్, స్టోర్ రూమ్‌లను ఆయా స్కూల్ ఆవరణలో నిర్మాణం చేయవలసిందిగా ప్రతిపాదించటమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు.

నకలు:-మేయరు గారికి,

,, ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

,, డిప్యూటీ మేయరు గారికి,

,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,

,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,

,, అందరు సూపరింటెండెంటులకు,

,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-**10**.

,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

153/692-నగరములో వున్న వికలాంగులకి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతికై అనేక సంవత్సరాలు, ఫించన్లు ఇచ్చినారు. గత సంవత్సర కాలము నుండి ఫించన్లు నిలుపుదల చేసినారు.

కావున వారి ఇబ్బందులు గమనించి ఖాళీ అయిన వికలాంగుల ఫించనుదారుల స్థానములో నిరుద్యోగ భృతి నిలిచిపోయిన వికలాంగులకి వేంటనే ఫించన్లు ఇప్పించాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

154/693- 38వ డివిజన్‌లో ఉన్న కొండ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయములలో గాని, అనారోగ్యం చేసిన వారికి హాస్పిటల్‌కు వెళ్ళటానికి గాని, మన పారిశుద్య సిబ్బంది చెత్తను క్రిందకు చేరవేయుచున్న ఆటోలకు గాని సరియగు రోడ్డు మార్గము లేక ఎన్నో సంవత్సరములుగా వేల మంది ప్రజలు ఇబ్బంది పడుచున్నారు.

కావున ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కొరకు 25వ డివిజన్ నందు 4 పంపుల సెంటర్ నుండి ఉత్తరముగా సుబ్రహ్మణేశ్వర స్వామి వారి గుడికి పోయే రోడ్డు మార్గమును వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

155/694- ఈ సంవత్సరము నిర్వహించబోవు యువజనోత్సవాల నందు ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరము నిర్వహించుటకు (2005-2006) ఆఫీసరు ఇన్‌ఛార్జిగా డైరెక్టరు ఆఫ్ స్పోర్ట్సు గారిని నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

156/695- ఈ సంవత్సరము నిర్వహించబోవు యువజనోత్సములకు (2005-2006) 10 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగినది. గత మూడు సంవత్సరముల్లో నిర్వహించిన యువజనోత్సవాల ఖర్చు దృష్ట్యా మరియొక 5 లక్షల రూపాయలు అదనముగా బడ్జెట్‌ను మంజూరు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

157/696-14వ వార్డు నందు ఈ క్రింది వీధులలో బి.టి.రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. శివగంగ భవాని రోడ్డులోని రజిత్ భార్గవ అడ్డ రోడ్డు నుండి చివర వరకు.
2. ఠాగూర్ వారి వీధిలో రజిత భార్గవ అడ్డ రోడ్డు నుండి చివరి వరకు.
3. 10 యం.జి.డి. ప్లాంటు రోడ్డు,
4. గంగానమ్మ గుడి దగ్గర నుండి పి.బి.యం.కాలేజి వెనుక వరకు.

158/697-విజయవాడ నగరములో పెరిగిన జనాభా కారణముగా రోడ్లను వెడల్పు చేయు సందర్భములో అడ్డు వచ్చినటువంటి దేవాలయాలను, చర్చిలను, మసీదులను వదిలివేసిన సందర్భాలు అనేకము కనబడుచున్నవి. నడిచే దారిలో అడ్డుగా ఏమీ ఉండరాదు మరియు మూయరాదు అనే అర్ధం ఎప్పటి నుండో ఉన్నది. చంద్ర మండలము మీద ఇండ్లు నిర్మించే ఈ రోజుల్లో

అభివృద్ధికి ఆటంకముగా ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులతో పాటు దేవాలయములు, చర్చిలు, మసీదులు తొలగింపచేయవలసినదిగా, విజయవాడ కౌన్సిలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

159/698-కృష్ణానది పరివాహక ప్రాంతములో ఉన్న పల్లపు మరియు కృష్ణానది లోపల వరకు ఉన్న భూమిని ప్లాట్లుగా విభజించి అమ్ముట మూలముగా ముందు తరాల వారికి కృష్ణానది కూడా ఆక్రమణకు గురియై నది కూడా కనిపించని పరిస్థితి ఉంది. నదులు లేనిదే మనిషి జీవన మనుగడే లేదు. విజయవాడ నగరానికి ఉన్న ఏకైక వరం కృష్ణానది మాత్రమే. కాబట్టి కృష్ణానదిని రక్షించుకోవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది. ఎవరైతే 50 సంవత్సరాలు రిజిస్ట్రేషన్ సౌకర్యముతో (లింకు డాక్యుమెంట్సుతో) ఉన్నారో ఆ భూములు కృష్ణానది ఒడ్డుకు దూరముగా ఉండి ముందు చూపుతో అభివృద్ధికి ఆటంకముగా లేకుండా ఉన్న భూములు మాత్రమే అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారు పర్మిషన్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ సౌకర్యము కలుగజేసేటట్లు, అవరోధముగా ఉన్నటువంటి భూములు అన్నింటిని కూడా తిరస్కరించేటట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి కౌన్సిల్ ద్వారా తగు సూచనలు పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

160/699- 14వ డివిజన్‌లో ఉన్న రౌండు టేబుల్ మునిసిపల్ ఎలిమెంట్రి పాఠశాల విద్యార్థుల అవసరము దృష్ట్యా ఉన్న భవనము మీద మొదటి అంతస్తు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

161/700- 14వ డివిజన్ నందు ఈ క్రింది పేర్కోన్న ప్రాంతాలలో కరెంటు పోల్సు మరియు లైట్లు వేయగలరు.

1. కొమ్మా పూర్ణచంద్రరావు వీధిలో స్తంభము మరియు లైటు,
2. శివగంగ భవాని వీధిలో రెండు స్తంబాలు మరియు రెండు లైట్లు
3. గులాబీతోటలో రెండు స్తంబాలు మరియు రెండు లైట్లు
4. ఈనాడు కాలనీలో రెండు స్తంబాలు మరియు రెండు లైట్లు,
5. కోటినగర్‌లో మూడు స్తంబాలు మరియు మూడు లైట్లు,

పైన పేర్కోనబడిన ప్రాంతాలలో స్తంబాలు మరియు లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహరావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

162/701-దండమూడి రాజగోపాలరావు ఇండోరు స్టేడియం రూఫ్ చాలా వరకు డ్యామేజ్ అయి వర్షాకాలములో పూర్తిగా నీరుకారి ఉడెన్ ఫ్లోర్ పాడైపోవుచున్నది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే పలు క్రీడాకారులకు ఇక్కడ జరిగే టోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు ఇది చాలా అసౌకర్యం కల్గించుచున్నది.

కావున వెంటనే చర్యలు తీసుకొని రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

163/702-కరీం వీధిలోని జెండా మందిరం ఎదురు సందులోనికి వాటర్ పైప్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

164/703-డా|| వై.వి.రావు హాస్పటల్ ప్రక్క రోడ్డులోని యు.జి.డి.లైన్ రిపేర్లు చేయించాలని ప్రతిపాదించుచున్నాను.

165/704-మసీదు వీధిలోని కాపు కళ్యాణ మండపం ప్రక్కనే వున్న రెండు చిన్న చిన్న సందులకు వాటర్ పైప్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

166/705-మసీదు వీధిలోని యు.జి.డి. లైను రిపేర్లు చేసి వీధి చివరన దక్షిణ భాగములో వున్న (కాపు కళ్యాణ మండపం ప్రక్క సందు) ఇళ్ళకు యు.జి.డి. సౌకర్యం కల్పించాలని ప్రతిపాదించుచున్నాను.

167/706-దండమూడి రాజగోపాలరావు ఇండోరు స్టేడియములోని వాటర్ మోటర్, స్టేడియం నిర్మించినప్పుడు పెట్టినది. ఇది తరచూ రిపేర్లకు లోనై పనిచేయకపోవుటచే క్రీడాకారులకు చాలా అసౌకర్యముగా వున్నది.

కావున, వెంటనే పాత మోటర్ స్థానములో క్రొత్త మోటర్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బుద్దా జగన్నాథం, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

168/707- 25వ వార్డు మల్లిఖార్జున పేటలో కొండ ప్రాంతము నందు మరియు విద్యాధరపురం వాటర్ వర్క్సు ఎదురుగా గల కొండ ప్రాంతము నందు లైటులు లేక రాత్రి వేళల యందు కొండ ప్రాంతవాసులు ఇబ్బందులకు గురి అవుచున్నారు. కాబట్టి అవసరమైన చోట్ల లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

169/708- 25వ డివిజన్ విద్యాధరపురం వాటర్ వర్క్సు ఎదురుగా గల కొండ ప్రాంతము నందు మరియు మల్లిఖార్జున పేట నందు గల ఉప్పరవాగు, పెద్దమ్మ గుడి ఏరియా కొండ ప్రాంతము నందు నీటి సరఫరా బాగానే ఉన్నది. కాని ఇంకా పై భాగమున వున్న కొండ ప్రాంతము వారికి నీరు సరిగా అందుబాటులో లేదు. కాబట్టి కొండ ప్రాంతవాసులకు నీరు పూర్తి అందుబాటులో తేగలరని, అవసరమైన చోట్ల బూస్టర్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

170/709- ఐ.వి.ప్యాలెస్ ప్రక్క రోడ్డు నందు ప్రకాశం రోడ్డు నుండి గోపాల రెడ్డి రోడ్డు వరకు వీధి దీపాలు లేవు. వీధి దీపాలు లేకపోవటం వలన ప్రజల చాలా ఇబ్బందులకు గురి అవుచున్నారు. ముఖ్యముగా సి.పి.ఆర్.స్కూల్‌లో 10వ తరగతి చదువుకునే ఆడ పిల్లలు రాత్రిపూట ప్రయివేటు క్లాసు అయిపోగానే గోపాల రెడ్డి రోడ్డు నుండి ప్రకాశం రోడ్డు వరకు ఈ రోడ్డులోనే వస్తూంటారు. కావున ఈ ఐ.వి.ప్యాలెస్ ప్రక్క రోడ్డు నందు వీధి దీపాలు వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

171/710- 22వ డివిజన్‌లో గల నెహ్రూ నగర్‌లో వున్న ఎలిమెంటరీ పాఠశాలను కొద్ది నెలలుగా అక్కడ సరైన స్థలము కేటాయించనందువల్ల దానిని కొంత దూరములో వున్న ఎ.పి.ఎస్.ఆర్.ఎమ్.సి హై స్కూల్ నందు మార్చినారు. దానివల్ల ఎ.పి.ఎస్.ఆర్.ఎమ్.సి. హై స్కూల్ ప్రక్కన వున్న "శ్రీ వంగవీటి మోహనరంగా ఎలిమెంటరీ పాఠశాల" కు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నవి. అదికాక నెహ్రూనగర్‌లోని ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతుంది. అందువల్ల ఈ ఎలిమెంటరీ స్కూలుకు నెహ్రూనగర్ డొంకరోడ్డులో ఏదైన స్థలాన్ని కేటాయిస్తే దానియొక్క నిర్మాణము మేము చేయించుకొనగలము. అందువలన స్థానిక పేద విద్యార్థులకు అనుగుణంగా ఈ ఎలిమెంటరీ స్కూలునకు స్థలము కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

172/111- కృష్ణలంక ప్రాంతములో గల 22వ డివిజన్, 23వ డివిజన్, 24వ డివిజన్ మరియు 16వ డివిజన్ నందు నివశిస్తున్న ప్రజలు సదరు ఎలక్ట్రిసిటీ బిల్లులు, ఇంటి పన్నులు కట్టుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున, ఈ నాలుగు డివిజనుల ప్రజల సౌకర్యార్థం 22వ డివిజన్ నందు గల ఎ.పి.ఎస్.ఆర్.ఎమ్.సి. హై స్కూల్ నందు "ఇ-సేవా" కేంద్రాన్ని ఏర్పాటుచేసి వారి యొక్క ఇబ్బందులను తగ్గించగలరని, ఈ కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

173/712 – 37వ డివిజన్‌లో జనాబ్ షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ సెంటర్‌కి చుట్టూ 5 డివిజన్‌ల పేద ప్రజానీకం వివిధ అవసరాల రీత్యా వచ్చుచున్నారు. కానీ హాస్పిటల్ నందు వారికి వైద్యం పూర్తి స్థాయిలో అందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు లేకపోవడం వలన పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున, హాస్పిటల్‌కి పూర్తి స్థాయిలో వినియోగము కొరకు అవసరమైన వైద్య పరికరాలు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

174/713 – షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ సెంటర్ నందు వున్న వైద్య పరికరాలు కొన్ని పాడైనవి. వాటిని వెంటనే రిపేర్లు చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

175/714 – షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ సెంటర్, ఆ చుట్టూ వున్న 5వ డివిజన్ పేద, మద్య తరగతిప్రజానీకానికి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించటానికి అవసరమైన వైద్య సిబ్బందిని హాస్పిటల్ నందునియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

176/715 – మన నగరములో వున్న రోడ్లపై భారీ వాహనాలు నిలుపుదల చేసి వుండుట వలన ప్రజలకు, వాహనదారు లకుఇబ్బంది కలుగచేయుచున్నారు. కావున మన రోడ్లపై పార్కు చేయుచున్న భారీ వాహనాలపై పార్కింగ్ ఫీజు వసూలు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

177/716 – విజయవాడ నగరములో చాలా కాలము నుండి కొండ ప్రాంతాలలో నివశించుచున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వము పట్టాలు మంజూరు చేసినారు. సదరు పట్టాలను రిజిస్ట్రేషన్ చేయుటకు అధికారులు అడ్డంకులు తెలియజేయుచున్నారు. కావున మన నగరములో కొండ ప్రాంతాలలో పట్టాలు పొంది 10 సంవత్సరములు గడిన వారికి రిజిస్ట్రేషన్ చేయుటకు అవకాశము కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:</u> –

**178/717** – 12వ డివిజన్‌లోని దర్శిపేటలో గల మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణంలో శివాలయం కొండ యొక్క చిన్న భాగం కొండకు సంబంధము లేకుండా ప్రక్కన వున్నది. స్కూల్ ప్రాంగణములో ఉండుట వలన (చిన్న పిల్లలు) విద్యార్థులు, ఇతరులు కొండపైకి ఎక్కి దిగుచున్నారు. కాబట్టి అది ప్రమాదకరంగా వున్నది. కావున కొండ యొక్క చిన్న భాగమును తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**179/718** – 12వ డివిజన్‌లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి కొంత వరకు అనగా 30% మాత్రమే పూర్తయినది. మిగిలిన 70% వర్కు అనగా పూర్తిగా పని పూర్తి చేయుటకు వర్కు మొదలుపెట్టినచో రోడ్లు, సైడ్ డ్రెయిన్స్ వాటర్ పైపు లైన్స్ పనులు మొదలుపెట్టగలరు. లేనిచో రోడ్లు, డ్రెయిన్స్ వలన ప్రజలు ఇబ్బందికి గురి అవుచున్నారు. కాబట్టి అండర్ గ్రౌండ్ డ్రెయినేజి పూర్తి చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**180/719** – పటమట ఏరియాలో ఎక్కడా కూడా అనగా 8, 9, 10, 11, 12 డివిజన్లలో పేద వారు కాని మధ్య తరగతి ప్రజలు కాని ఏదైన శుభకార్యం కాని లేక ఏ విధమైన ఫంక్షన్స్ గాని, మీటింగ్‌లు గాని చేసుకొనుటకు మరియు శుభ కార్యములకు భోజనములు పెట్టుటకుగాని మాకు ఏ విధమైన సౌకర్యములు లేవు. కాబట్టి పటమట ఏరియాలో ఒక హాలును గాని కళ్యాణ మండపమును పేద వారికి అందుబాటులో ఉండునట్లుగా కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**181/720** – 12వ డివిజన్‌లోని యన్.టి.ఆర్. సర్కిల్ దగ్గర నుండి కృష్ణవేణి రోడ్డు నుండి దర్శిపేట–1, దర్శిపేట–2 మీదగా మర్రిచెట్టు సెంటర్ అంబేద్కర్ నగర్ వరకు వెళ్ళు పెద్దది అవుట్ ఫాల్ డ్రైనేజి నడుస్తుంది. దాని వలన వర్షం వచ్చిన మురుగునీళ్ళు ఎక్కువ వచ్చినా, వాటర్ ట్యాంక్ నుండి వేస్ట్ వాటర్ వచ్చినా డ్రైనేజి ప్రక్కన వుండు సైడ్ వాల్స్ చిన్నవిగా వుండి దానిపై స్లాబ్ బిళ్ళలు తక్కువ ఎత్తులో వుండుట వలన ఆ వాటర్ ఫ్లోటింగ్‌కి స్లాబ్ బిళ్ళలు మరియు వాటర్ పైపు లైను కూడా దానిలో వుండుట వలన ఆ మురుగు నీరు వీధులలోకి వచ్చి షుమారు నాలుగు వీధులలోని 160 మంది కుటుంబాల వారు మురుగునీటిలో నివాసము వుండుట వలన దోమలు ఎక్కువగా వుండి అనారోగ్యములకు మరియు రాకపోకలకు ఇబ్బందిగా వుండుట వలన పిల్లలు, వృద్ధులు కాలువలో పడిపోవుచున్నారు. కాబట్టి సైడు డ్రైనేజిని ఎత్తు పెంచి దానిపై స్లాబు బిళ్ళలు ఎత్తుపోసి మరియు కాలువలో వాటర్ పైపు లైనును తొలగించవలసినదిగా (100 యం.యం. ఎ.సి. పైపు లైనులు) ప్రతిపాదించుచున్నాను.

182/721- 12వ డివిజన్‌లోని దర్శిపేటలో వున్న విజయవాడ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూల్ వున్నది. దాని వెనుక వైపు మురుగు కాలువ పెద్దది, డ్రైనేజి కాలువ వున్నది. విధ్యార్థులకు ప్రమాదకరముగా యున్నది. మురుగు కాలువలో మటన్, ఫిష్,చికెన్ వేస్ట్ అంతా వేయుట వలన పిల్లలు అస్వస్థతకు దారి గురియగుచున్నారు. కావున వైడల్పైన మురుగు కాల్వపై క్లోజ్డుగా పైన బిళ్ళలు వేసి పిల్లల ఆరోగ్యమును కాపాడవలసినదిగా మరియు పాఠశాల గదుల గోడ ప్రక్కనే వున్న పరిసర ప్రాంతముల వారు మలమూత్ర విసర్జన చేయుటవలన విద్యార్థులు దుర్గంధమును భరించ లేకపోవుచున్నారు. కావున గోడలు, కిటికీల వెనుక గ్రీన్ బెల్ట్ వేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

183/722 - బ్రమరాంభపురం (స్వర్గపురి) హిందూ స్మశాన వాటికలో కరెంటు మిషనుపై పనిచేయుచున్న ఇస్రం చిన డానియేలు పది సంవత్సరములుగా శవములను కాల్చే పనిచేయుచున్నాడు. అతనికి జీతం రూపములో ఒక రూపాయి కూడా రావటం లేదు. శవమును కాల్చుటకు చలనా రూపములో రూ.50/-లు మునిసిపల్ కార్పోరేషన్‌కి కడుతున్నారు. కాని ఇతనికి ఆదాయము లేకపోవుట వలన

ఆర్థికముగా చాలా ఇబ్బంది పడుచున్నాడు. కాబట్టి శవమునకు అదనముగా రూ.100/-లు అతనికి ఇవ్వవలసినదిగా అనగా చాలనా రూపములో రూ.50/-లు మునిసిపల్ కార్పోరేషన్‌కి మరియు దహనం చేసిన వారికి రూ.100/-లు ఇవ్వవలయును అని మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా అధికారికముగా లెటరు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

184/723 - 12వ డివిజన్‌లోని రోడ్లు గుంటలు పడి పాడై, కల్వర్టులపై స్లాబు బిళ్ళలు పాడై స్లాబు బిళ్ళలు పగిలి గుంటలు ఏర్పాడి మధ్య మధ్యలో ఖాళీలు వచ్చి సైకిళ్ళు, స్కూటర్లు మోటర్ సైకిళ్ళ క్రింద చిన్న పిల్లలు పడిపోవుచు చాలా ఇబ్బందికి గురి అవుచున్నారు. కావున వాటిని సరిచేయుటకు సిబ్బంది లేరనుచున్నారు. కాబట్టి వాటిని సరిచేయుటకు ఇంతకు ముందు వలె గ్యాంగ్ మజ్దూర్‌లను ప్రతి డివిజన్‌కు 5 గురిని చొప్పున ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

185/724- 12వ డివిజన్‌లోని ఈ క్రింది ప్రాంతములలో కొత్త స్తంభాలు వేసి వాటికి కొత్త కండక్టరు వైరు ఏర్పాటు చేసి ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఏ. డోరు నెం.67-1-36/33 ఎన్.ఎస్.ఎమ్. స్కూల్ వెనుక దర్శిపేట-2, 103/25 మరియు 103/26కు పోల్స్ మధ్యన,

బి. డోరు నెం. 67-1-36/27 ఎన్.ఎస్.ఎమ్.స్కూల్ వెనుక దర్శిపేట-2 వీధి చివర

సి. డోరు నెం.67-8-16 జెండా చెట్టు సందు దగ్గర రర్శిపేట-2.

186/725 - 12వ డివిజన్‌లో ఈ క్రింది ప్రాంతములలో ఉన్న పోల్స్‌లకు కండక్టు వైరు ఏర్పాటు చేసి ట్యూబ్ లైటు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ఏ.112/48 పటమటలంక డోరు నెం.62-6-2,

బి. 101/24 పటమట కొడాలి వారి వీధి డోరు నెం.67-3-9

సి. 101/51 పటమట ఠాగూర్ బైపు ఇనిస్టిట్యూట్ వీధి.

187/726 - 12వ డివిజన్‌లోని ఈ క్రింది ప్రాంతములలోని ఎలక్ట్రికల్ పోల్స్ దారిలో ఉండుట వలన రాక పోకలకు స్కూటర్లు, మోటర్ సైకిల్స్, సైకిల్స్, కార్లు వెళ్ళుటకు మరియు ఆటో రిక్షాలకు, రిక్షాలు వెళ్ళుటకు ఇబ్బందిగా వున్నది. కాబట్టి వాటిని తొలగించి ప్రక్కకు మార్చి ప్రజలకు సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. 102/168 డోరు నెం.63-4-1B పుట్ట దగ్గర సాలీ పేట, పటమటలంక,
2. 101/94 డోరు నెం.65-3-31ఏ గంగానమ్మ గుడి సెంటర్, పటమట,
3. 103/37 డోరు నెం.62-1-15/2 రాజరాజేశ్వరి గుడి దగ్గర, దర్శిపేట 2,
4. 112/19 డోరు నెం.63-2-29 కారంపూడి వారి వీధి, పటమటలంక,
5. 112/12 డోరు నెం.64-3-5 యం.పి.సి. స్కూల్ దగ్గర, పటమటలంక.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

188/727 - కార్పొరేషన్ ప్రాంగణములో లోగడ బోజనం మరియు పలహారశాల వుండేది. ప్రస్తుతం లేదు. కార్పొరేషన్‌కు రోజు వందలాది మంది ప్రజలు ఏదో ఒక పని మీద కార్పొరేషన్‌కు వస్తుంటారు. కార్పొరేటర్లను కలుసుకొనుటకు కూడా వస్తుంటారు. వీరికి కూర్చొని బోజనం చేయుటకు వసతి లేదు. ప్రస్తుతం వున్న క్యాంటిన్ నిర్ణీత సమయములో మాత్రమే వుంది. టిఫిన్ చేయాలన్న సందర్శకులకు చాలా ఇబ్బందిగా వుంది. కనుక భోజనం మరియు పలహారశాల ఏర్పాటుకు చర్యలు తీసుకొనవలయునని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ రామయణపు శ్రీనివాసరావు,11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

189/728 - 11వ డివిజన్‌లొని పబ్లిక్ ట్యాప్‌లు చుట్టూ వున్న ప్రహరీ గోడలు పగిలి నీరు రోడ్లపైకి వచ్చుట వలన తడిసిన రొడ్లపై వెళ్ళుచున్న స్కూటర్లు, మోటర్ సైకిళ్ళు, సైకిళ్ళు మరియు చిన్న పిల్లలు మొదలగు వారు పడుచున్నారు. చుట్టు ప్రక్కల నీళ్ళు చేరి దోమల వలన ప్రజలు ఆనారోగ్యమునకు గురి అవుచున్నారు. కాబట్టి తప్పని సరిగా డివిజన్‌లోని పబ్లిక్ ట్యాప్‌ల చుట్టూ ప్రహారి గోడలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

190/729 - 11వ డివిజన్‌లోని యనమలకుదురు చిన్న వంతెన తూర్పు వైపు బందురు కాలువ ఒడ్డున ఉన్న ఖాళీ స్థలములో పార్కు నిర్మాణమునకు ఫెన్సింగ్ నిర్మాంచినారు. ఆ స్థలములో సగము కమ్యూనిటీ హాలు, రీడింగ్ రూమ్ మిగిలిన సగ భాగము పార్కు పూర్తి స్థాయిలో అభివృద్ధి పర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

191/730 - 11వ డివిజన్‌లోని చిన్న వంతెన శాంతి నగర్ శులభ కాంప్లెక్స్ ప్రక్కన యనమలకుదురు రోడ్డులో ఖర్మల భవనమును నిర్మిచవలసిన అవసరము వున్నది. 8,9,10,11,12 డివిజన్‌లలో అనగా పటమట చుట్టు ప్రక్కల ప్రజలకు ముఖ్య అవసరమై వున్నది. కావున తప్పనిసరిగా ఖర్మల భవనము నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

192/731 - 44వ డివిజన్‌లోని సాంబమూర్తి రోడ్డు నుండి ఉత్తరానికి వెళ్ళే భానునగర్ రోడ్డునకు టీచర్స్ యూనియన్ మాజీ నాయకులు, నగరపాలక సంస్థలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన పి.యస్.ఆర్.రెడ్డి గారి పేరు నమోదు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్,14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

193/732 - నగరములోని భూములు ధరలను పెంచి సంవత్సరము తిరగకముందే మరల భూముల ధరలను అధికారులు పెంచడానికి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇప్పుడు ఉన్న మార్కెట్ ధరల వలన నివేశ గృహాల స్థలాలు కొనుగోలు చేయు వారు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి చాలా ఇబ్బందిగా ఉన్నది. పెంచిన ధర మూలముగా కొనుగోలుదారులు ఆస్తుల కొనుగోలుకు ముందుకు రాకవోవుటవలన ఆడ పిల్లల పెళ్ళిళ్ళకు ఇతర చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే వారికి డబ్బులు అవసరమైన సందర్భాలలో చిన్నపాటి ఇల్లుని అమ్ముకొని వచ్చిన ఆదాయముతో ఖర్చు చేయుట జరుగుచున్నది. ఇప్పుడు ఉన్న మార్కెట్ ధరకంటే భూముల విలువను పెంచినట్లయితే నగరములో కొనుగోలు, అమ్మకాలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నది కనుక పేద, మధ్య తరగతి నివసించే ప్రాంతాలలో భూముల ధరలను పెంచే ఆలోచనను విరమింపచేయాలని కోరుచూ జిల్లా కలక్టరు గారికి మరియు మున్సిపల్ కమీషనరు గారికి, డివిజన్‌లో ఇన్స్పెక్టర్ జనరల్ (స్టాంపు మరియు రిజిస్ట్రేషన్స్) శాఖవారికి ప్రతిపాదనలను పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

194/733 - మహిళా సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సమర్ధవంతముగా జరుగునట్లు చర్చించుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

195/734 - 36వ డివిజన్ నందు ఈ క్రింది తెల్పిన ప్రాంతాలలో కరెంట్ కొత్త స్తంబాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసి వున్నది.

1. కె.నాగేశ్వరరావు డోరు నెం.8-33-130/1ఎ వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
2. యలవర్తి డేవిడ్‌రాజు డోరు నెం.8-33-123 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
3. డేరింగుల అమ్మాజి డోరు నెం.8-33-113 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
4. షేక్ అక్బర్ వలి, డోరు నెం.8-33-79 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
5. గంగిరెడ్డి బీరి రెడ్డి, డోరు నెం.8-33-143 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
6. బంకా రూతమ్మ డోరు నెం.8-33-124 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,
7. షేక్ అహ్మద్ డోరు నెం. 8-33-95 వద్ద కొత్త స్తంభము మరియు లైటు,

పైన తెల్పిన ప్రాంతాలలో కొత్త కరెంట్ స్తంబాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

196/735 - 2005-06 సంవత్సరం వార్డులకు కేటాయించిన బడ్జెట్ (డివిజన్‌కు 20 లక్షలు) నిధుల నుండి కార్పోరేటర్లు సూచించిన అభివృద్ధి పనులను సత్వరమే మంజూరు చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

197/736 - హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టం (1955) సెక్షన్ 202 (ఎ) ప్రకారం పేదల కొరకు నిర్మించిన గృహాలకు ఆరు నెలలకు రెండు రూపాయలు మాత్రమే ఆస్థిపన్ను వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**198/737** - విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు ఖాళీ స్థలాలు (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) పన్ను ప్రస్తుత మార్కెట్టు విలువల ప్రకారం ది.**01-04-2000** నుండి **31-03-2002** వరకు **1%**, ది.**01-04-2002** నుండి మిగతా జరుగుచున్న కాలానికి **0.5%** పన్ను విధించినారు. పై విధానము వలన చాలా మంది ప్రజలు ఇబ్బందిపడుచున్నారు. కనుక ఏ ఆర్థిక సంవత్సరములో మార్కెట్టు విలువ ఎంత వుంటుందో (**14**వ డివిజన్ చూచినట్లయితే **2000-2002** మద్య కాలములో మార్కెట్టు విలువ రూ.**600/-** మరియు రూ.**900/-**లు చ.గజమునకు వున్నది). అదే మార్కెట్టు విలువ ప్రకారము ఖాళీ స్థలముల పన్ను (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) విధించాలని పాత కాలానికి (జరిగిపోయిన కాలానికి) పూర్వపు మార్కెట్టు విలువ ప్రకారం ఖాళీ స్థలాల పన్ను వేసే విధానాన్ని అమలుపర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ది.**29-12-2005** గురువారము ఉదయము గం.**11.00**లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

199/738 - శ్రీ గౌతం రెడ్డి, 44వ డివిజను కార్పొరేటర్ వారు గులాబీతోటలోని రైవస్ కాలువకు ఉత్తరం ప్రక్కన గల ప్రాంతానికి 80 అడుగుల రోడ్డు నిర్మించవలసినదిగాను ఆ ప్రాంతములో అక్కడక్కడ వున్న ఆక్రమణలను తొలగించి ప్రత్యామ్నాయం చూపించాలని ప్రతిపాదించగా కౌన్సిల్ వారు నెం.146, తేది.27.10.2005 తీర్మానములో ఆఫీసు రిమార్కులను కోరుతూ తీర్మానించియున్నారు.

సదురు ప్రాంతములో శాంక్షను అయిన మాస్టరు ప్లాను ప్రకారము 80 అడుగుల రోడ్డు కలదు. అక్కడక్కడ గల ఆక్రమణలపై సర్వే నిర్వహించడమైనది. మరియు సదరు ఆక్రమణలను తొలగించుటకు యాక్షన్ ప్లానును కూడా తయారు చేసిన విషయమును కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. ( ఆర్.సి.జి7-62534/2005)

**200/739**-గవర్నమెంటు ఉత్తర్వులు మెమో నెం.**1604/కె2/2005**, తేది: **5-10-2005** నందు ఎన్.టి.ఎస్.నెం.**33**, బ్లాకు నెం.**3**, వార్డు నెం.**11**, బాడవపేట హిల్ పోరంబోకు ఆక్రమణలను రెగ్యులరైజ్ చేయుటకు తగిన చర్య నిమిత్తం గవర్నమెంటు ఉత్తర్వులు జి.ఓ. ఎం.యస్.నెం.**1601** రెవిన్యూ (ఎ.ఎస్.ఎన్.-**1**) డిపార్టుమెంటు, తేది: **29-8-2005** ప్రకారము తగిన చర్య తీసుకొనుటకు కృష్ణా జిల్లా కలెక్టరు గారిని సంప్రదించవలసినదిగా గవర్నమెంటు కార్యదర్శి, యం.ఏ., అండ్ యు.డి. డిపార్టుమెంట్ వారు ఆదేశించియున్నారు.

కావున పై తెల్పిన జి.ఓ.యం.యస్.నెం.**1601**, తేది: **29-08-2005** ప్రకారము తగు చర్య తీసుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి**2-37639/1963**).

201/740- 2005 సెప్టెంబరు నెలలో జరిగిన 3వ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విజయవాడ నగరపాలక సంస్థకు 5 వార్డు కమిటీలను క్రింది పట్టికలో చూపిన ప్రకారము ఏర్పాటు చేయుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖ వారు ది.9.12.2005 గల జి.ఓ.యం.యస్.నెం.971ను జారీ చేసియున్నారు. కావున సదరు జి.ఓ.ను రికార్డు చేయుటకుగాను కౌన్సిలు వారిని కోరిన ఆఫీసు సూచన చదవటమైనది. (జి.ఓ. జతపర్చటమైనది.)

<u>ప ట్టి క</u>

| వార్డు కమిటీ నెంబరు | కేటాయించిన వార్డులు |
|---|---|
| వార్డు కమిటీ నెం. 1 | వార్డు నెం.1 నుండి 12 వరకు (12) |
| వార్డు కమిటీ నెం. 2 | వార్డు నెం. 13 నుండి 24 వరకు (12) |
| వార్డు కమిటీ నెం.3 | వార్డు నెం.25 నుండి 36 వరకు (12) |
| వార్డు కమిటీ నెం.4 | వార్డు నెం. 37 నుండి 48 వరకు (12) |
| వార్డు కమిటీ నెం.5 | వార్డు నెం.49 నుండి59 వరకు (11) |

(ఆర్.సి.నెం.యమ్1-51080/2005)

**202/741**-కార్పొరేషన్ వారి తీర్మానము నెం.**11/46**, తేది: **22-8-2005** నందు విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ప్యానల్ లిస్టులో డి.యస్.యం.సి., హైస్కూలు నందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న శ్రీ పి.నిర్మల్ మొదటి వ్యక్తి అయినందున సదరు శ్రీ పి.నిర్మల్ ప్రధానోపాధ్యాయుని పదోన్నతిపై డిప్యూటీ ఎడ్యుషనల్ ఆఫీసరుగా నియమించుటకు తీర్మానించియున్నారు.

ప్రభుత్వము వారి ఉత్తర్వుల జి.ఓ. ఆర్.టి. నెం.**1621**, తేది: **5-12-2005** మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంటు (కె**2**) డిపార్టుమెంట్ నందు శ్రీ పి.నిర్మల్, ప్రధానోపాధ్యాయుని తాత్కాలిక ప్రాతిపదికపై పెండింగ్ అప్రూవల్ ఆఫ్ సర్వీసు రూల్స్ మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మరియు ఇతర కోర్టులలో పెండింగ్‌లో వున్న ఓ.ఎ.లు/డబ్ల్యు.పి.లు/ఆర్.పి లపై వెలువడు జడ్జిమెంటులకు లోబడి ఆయనను విజయవాడ నగరపాలక సంస్థ నందు పదోన్నతిపై డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసరుగా నియమించుచూ ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున పైన తెల్పిన ప్రభుత్వమువారి ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి**1-42802/2005**).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన **1955** హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-**88** (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

203/742- విజయవాడ నగరములోని ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి వాంబే పథకములో భాగంగా గృహ నిర్మాణ పథకం చేపట్టుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ శ్రీ చిగురుపాటి బాబూరావు గారు, 24వ డివిజను కార్పోరేటరు గారు తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం. 29/435 తేది 19.2.05 నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుచూ తీర్మానించడమైనది.

ఇళ్లులేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలములను కేటాయించు అధికారము జిల్లా కలెక్టరు వారికి మాత్రమే కలదని కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది.
(ఆర్.సి.జి3-62957/05: సి.ఆర్.నెం.29/435 ది.19.2.05)

**204/743** – విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని కృష్ణలంక పద్మావతి ఘాట్ నుండి తొలగించిన షుమారు **550** కుటుంబాల వారిని న్యూ రాజరాజేశ్వరి పేటకు తరలించినారని, వారికి పక్కా గృహాలు లేక వర్షాలకు చాలా ఇబ్బందులకు గురవుచున్నారని, కావున వారికి పక్కా గృహాలు నిర్మించి కేటాయించవలసిందిగా శ్రీ ఎరుబోతు రమణారావు, **52**వ డివిజన్ కార్పొరేటర్ తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.**91**, ది.**27-10-2005** నందు పై ప్రతిపాదనపై ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

పై తీర్మానము ప్రకారము, పద్మావతి ఘాట్ నుండి తరలించిన కుటుంబాలను పక్కా గృహాలు నిర్మించుటకు న్యూ రాజరాజేశ్వరి పేట సమీపంలో ఏ విధమైన వేరే స్థలాలు లేనందున బరియల్ గ్రౌండ్ స్థలానికి సంబంధించిన రివైజ్డ్ లే-అవుట్‌ను (షుమారు **1032** ప్లాట్స్) ది.**18-8-2005**న హౌసింగ్ కార్పొరేషన్ వారికి అందజేయుటం జరిగినది మరియు ప్రస్తుతం మరొక లేఖ ద్వారా హౌసింగ్ కార్పొరేషన్ వారికి వెంటనే పనులు చేపట్టవలసినదిగా కోరడం జరిగినదని కౌన్సిల్ వారి దృష్టికి తీసుకురావడమైనది.
**(ఆర్.సి.జి3-91/2005).**

205/744- 52వ డివిజను కార్పోరేటరు శ్రీ ఎరుబోతు రమణారావు గారు ది. 13-10-2005న గల తన ప్రతిపాదనలో నందమూరి నగర్ నందు కొన్ని కుటుంబాల వారు నివాసముంటున్నారనియూ వారికి యింత వరకు పట్టాలు మంజూరు చేయలేదనియూ గావున సదరు సింగ్‌నగర్ ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్ చేసిన విధముగా నందమూరి నగర్ ప్రాంతవాసులకు పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించిన ప్రతిపాదనలో సి.ఆర్.నెం.93 ది. 27-10-2005 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

ఈ విషయమై నగరపాలక సంస్థ సర్వేయరుగారు తమ రిమార్కులలో సదరు నివాసము విజయవాడ విలేజ్ పోర్షన్‌లోని ఆర్.ఎస్.నెం. 24/P గా గుర్తించడమైనదనియూ సదరు సర్వే నెంబరులోని వీరి ఆక్రమణలు బుడమేరు కట్ట అభివృద్ధి కొరకు (వరదలు నివారించుటకుగాను) ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు రైతుల నుండి సేకరించిన భూమి అయి వున్నదనియూ కావున సదరు నివాసముంటున్న భూమి కార్పోరేషన్‌కు సంబంధించినది కాదు. ఇరిగేషన్ వారికి చెందినదనియూ కావున సింగ్‌నగర్ నివాసులకు రిజిస్ట్రేషన్ చేయునట్లు నందమూరి నగరవాసులకు రిజిస్ట్రేషన్ చేయుటకు వీలుపడదని తెలియపరచుచున్న ఆఫీసు సూచనను కార్పోరేషన్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి1- 63357 / 2005)

**206/745**-విజయవాడ నగర పరిధిలోని **58**వ డివిజన్ సుందరయ్య నగర్ మసీదు ప్రక్క నివసిస్తున్న ప్రజలు వర్షాలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారికి వెంటనే పక్కా గృహాలు నిర్మించి కేటాయించవలసినదిగా శ్రీమతి మురపాల సత్యవతి, **58**వ డివిజన్ కార్పొరేటర్ గారు తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.**283**, తేది: **28-10-05** నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుచూ తీర్మానించియున్నారు.

పై తీర్మానము అనుసరించి, ఇది వరకు సర్వే నిర్వహించి **112** కుటుంబాలను గుర్తించడం జరిగినది. వీరికి న్యూ రాజ రాజేశ్వరిపేట సమీపములో గ్రౌండు + **3** తరహా భవనాలు నిర్మించుటకు ప్రతిపాదనలు తయారు చేయటం జరిగినది.

కావున, సదరు విషయాలను కౌన్సిల్ వారి దృష్టికి తీసుకురావటమైనది.

**(ఆర్.సి.జి4-63089/2005) (సి. ఆర్.నెం.283/28-10-2005).**

207/746 -విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని, పాయకాపురంలోని రాధానగర్ నందు ఉన్న నిరుపేదల పూరి పాకలు కాలిపోవడం వలన వారు నిరాశ్రయులయినారని వర్షాకాలం వర్షానికి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని, కావున రాధానగర్‌లోని నిరాశ్రయులయిన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మించి వారికి కేటాయించవలసినదిగా శ్రీమతి మురపాల సత్యవతి, 58వ డివిజను కార్పోరేటరు గారు తమ ప్రతిపాదనలో కోరియున్నారు.

అందుపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం. 285 తేది 27-10-05 నందు పై ప్రతిపాదనపై ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

రాధానగర్‌లో ఇళ్లు కాలిపోవుటచే నిరాశ్రలయిన వారికి వాంబే కాలనీ సి సెక్టార్ నందు తాత్కాలికముగా నివాసము ఏర్పాట్లు చేసినట్లుగాను, రాజ రాజేశ్వరిపేటలో జి+3 హౌసింగ్ స్కీము నందు ఇళ్లు ఇచ్చుటకు పరిశీలించబడునని కౌన్సిల్ వారికి తెలియజేయడమైనది. (ఆర్.సి.జి4-63090/05, సి.ఆర్.నెం.285/05 ది.27.10.05)

208/747- శ్రీమతి యమ్.సత్యవతి, 58వ డివిజను కార్పోరేటరు తమ ప్రతిపాదలో నగరపాలక సంస్థ పరిధిలో గల ఉడా కాలనీని నగరపాలక సంస్థ నందు విలీనం చేయవలసినదిగా ది. 21.10.05 న గల తమ ప్రతిపాదనలో కోరియున్నారు. ఈ విషయమై ది. 27.10.05 న కౌన్సిల్ తీర్మానములో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించినారు. లే అవుట్ రూల్స్ ప్రకారము దానికి సంబంధించిన అన్ని సౌకర్యములు కలిగించి కార్పోరేషన్ వారి నిర్వహణకు అందచేయవలసినదిగా ది.12.1.05 న గల ఈ ఆఫీసు లేఖలో ఉడా ఛైర్మన్ గారిని కోరడమైనది. కానీ ఇంత వరకు దాని విషయమై జవాబు లేనందున, సదరు ఉడా వారు కావలసిన వసతులు ఏర్పాట్లు చేసిన తరువాత విలీనము చేయు విషయములో చర్యలు తీసుకొనబడును. ఈ విషయములో సమాచారము నిమిత్తము కార్పోరేషన్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (G1-11723/05)

209/748- విజయవాడ నగర పరిధిలో జరుగుచున్న భవన నిర్మాణ కార్యకలాపాలలో అనేక కారణముల రీత్యా బిల్డింగ్ మరియు రూల్సు కు సంబంధించి టౌన్ ప్లానింగ్ రూల్సుకు వ్యతిరేకముగా కొన్ని అతిక్రమణలు జరుగుచున్నవి. వాటిలో చాలా భాగం భవనములలో వాస్తు మొదలగు కారణముల రీత్యా బాల్కనీల ప్రొజెక్షన్, సెట్-బ్యాక్‌ల యందు తేడాలతో నిర్మాణములు జరుగుచున్నవి. ఈ అతిక్రమణలు అన్నియు నిబంధనలకు వ్యతిరేకముగా జరిగినను, భవన నిర్మాణ విషయమై స్వల్పమైన అపరాధములుగానే భావించవచ్చును.

ఇట్టి అతిక్రమణలపై జరిమానాను విధించి అట్టి అతిక్రమణలను క్రమబద్ధీకరించిన యెడల వాటి ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయము సమకూరుటయే గాక అట్టి జరిమానాల విధింపు వలన నిబంధనలు అతిక్రమణలను నిరోధించే అవకాశము కలుగును.

గతంలో ప్రభుత్వం వారు 1992 నుండి 1998 వరకు వివిధ జి.ఓ.ల ద్వారా ఇదే విధంగా క్రమబద్ధీకరించు అవకాశము కల్పించియున్నారు. చివరిసారిగా జి.ఓ.యం.యస్. నెం.419, తేది 30.7.98 ద్వారా అవకాశం కల్పించియున్నారు. దరిమిలా వచ్చిన భవన అతిక్రమణలను క్రమబద్ధీకరించు అవకాశం లేనందువలనను మరియు అట్టి అతిక్రమణలను తొలగించుట కష్టసాధ్యము వలనను మరియొకసారి బిల్డింగ్ రెగ్యులేషన్ స్కీమును ప్రకటించిన యెడల విజయవాడ నగరపాలక సంస్థకు ఉపయుక్తముగా ఉండునని భావిస్తూ స్వల్ప అతిక్రమణలను గతంలో వచ్చిన జి.ఓ.లలో పేర్కొనబడిన మార్గదర్శిల మాదిరిగానే క్రమబద్ధీకరణకు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ప్రభుత్వం వారిని కోరుటకు ఆఫీసు వారు ప్రతిపాదించడమైనది. (ఆర్.సి.జి7-63264 / 2005)

210/749- కృష్ణా జిల్లా కొండపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి జి.శాంతి గారు తమ కుటుంబము విజయవాడలో నివశిస్తున్నారనియు తాము కొండపల్లిలో ఉన్నందున, వారి యోగ క్షేమములను చూచుకొనుటకు వీలుపడుట లేదని తెలుపుతూ విజయవాడ నగరపాలక సంస్థ స్కూలునకు బదిలీ కోరినారు.

విజయవాడ నగరపాలక సంస్థలో మహ్మదాలీపురం ప్రైమరీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీ కె. ఏడుకొండలు గారు అదే కారణముల వలన కొండపల్లినకు బదిలీను కోరియున్నారు.

వీరు ఇద్దరు పరస్పర బదిలీపై తమ దరఖాస్తులను పంపియున్నారు. అమలులో వున్న రూల్స్ ప్రకారము కార్పొరేషన్ వారి అనుమతితో జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా ప్రభుత్వమునకు తదుపరి చర్య కొరకు పంపవలసియున్నది.

కావున, ఈ విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-58123/2005).

211/750- కార్యదర్శి, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వారి అర్జీ నందు విజయవాడ నగరపాలక సంస్థ మరియు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో సి.వి.ఆర్.జి.యం.హెచ్. స్కూలు ఆవరణలో ఒక రీసెర్చ్ & రిఫరెన్స్ లైబ్రరీ నిర్మించి నిర్వహించుట జరుగుచున్నందున, సదరు రీసెర్చ్ లైబ్రరీకి అదనపు సౌకర్యములు మరియు పార్కింగు నిమిత్తం 1000 చ.గ.ల స్థలము అదనముగా అలాటు చేయమని కోరియున్నారు.

గతములో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీకి ఇవ్వబడిన 300 చ.గ.ల స్థలమునకు అదనముగా 700 చ.గ.ల స్థలము ఇచ్చుటకు సర్వే రికార్డు ప్రకారము భూమి తనిఖీ చేయగా, అందు బిల్డింగు నిర్మించబడి లైబ్రరీ భవనము 374 చ.గ.లు అయి వున్నది. కావున, మిగిలిన స్థలము 626 చ.గ.లు కలిపి మొత్తము 1000 చ.గ.లకు ఎన్.టి.ఎస్. నెం.768(P) 769(P), వార్డు నెం.9, బ్లాకు నెం.16లో యిప్పటికి వున్న 374 చ.గ.లకు అదనముగా 626 చ.గ.లకు కలిపి మొత్తము 1000 చ.గ. అదనపు సౌకర్యములు మరియు పార్కింగ్ నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ మరియు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ లైబ్రరీ మరియు రీసెర్చ్ సెంటర్‌కు అలాట్ చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.G2-27580/2005).

212/751- జిల్లా విద్యాశాఖాధికారి, కృష్ణా, మచిలీపట్నం వారు తమ లేఖ నెం.2-బి-2-03, తేది: 21-01-2003 ద్వారా అన్ని పురపాలక మరియు నగరపాలక సంస్థ స్కూలులలో ఖాళీగా వున్న టీచరు పోస్టులను జిల్లా సెలక్షన్ కమిటీ 2003 ద్వారా భర్తీ చేయుటకు నిర్ణయించి ది.31-12-2004 తేదీ వరకు ఖాళీగా వున్న మరియు ఖాళీ అగుచున్న పోస్టుల వివరములను కోరగా సదరు వివరములను ఈ ఆఫీసు లేఖ నెం.కె3-3014/03, తేది: 29-11-2003 ద్వారా పంపడమైనది.

డి.ఎస్సీ-2003 ద్వారా మన కార్పోరేషన్‌కు ఇంత వరకు ఎవరినీ ప్రభుత్వము వారు నియమించి యుండలేదు. ఈ విషయముపై పలుమార్లు వ్రాసిన లేఖలకు ఎటువంటి జవాబు వచ్చియుండలేదు.

జిల్లా పరిషత్ స్కూలులలో పనిచేస్తున్న 107 మంది టీచరులు తమకు అచ్చట నుండి విజయవాడ నగరపాలక సంస్థ స్కూలులకు బదిలీ చేయవలసినదిగాను అందుకు చాలా మంది తమ కుటుంబము విజయవాడలో నివశిస్తున్నారనియు లేదా ఇతర కారణములను చూపుతూ బదిలీని కోరియున్నారు.

కార్పోరేషన్ స్కూలులలో టీచరుల కొరత ఉన్నందునను, స్కూలులలో విద్యార్ధుల సంఖ్య పెరిగి నందునను మరియు ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయు విషయములో ప్రభుత్వము నుండి ఎటువంటి సమాధానములు రానందున అందిన 107 దరఖాస్తులలో 27 దరఖాస్తులను "స్పౌస్" కేసు క్రింద గుర్తించి వారిని మన నగరపాలక సంస్థ స్కూలులలో పోస్టింగ్ ఇవ్వవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది. ఈ విషయములో తగు ఉత్తర్వులు రావలసియున్నది.

ఈ ఆఫీసునకు అందియున్న 107 దరఖాస్తులలో 29 దరఖాస్తులపై ప్రభుత్వము వారు డైరెక్టుగా ఈ కార్యాలయపు రిమార్కులను కోరియున్నారు. ఇందులో 6 దరఖాస్తులను "స్పౌస్" కేసు క్రింద పై తెల్పిన విధముగా ప్రభుత్వమునకు సిఫార్సు చేసియున్నందున మిగిలిన 23 మంది దరఖాస్తులను కూడా పరిశీలించడమైనది. సదరు టీచరులు మన కార్పోరేషన్‌కు బదిలీ అయినచో కొంత వరకు టీచరుల కొరకు తీరు అవకాశములు కలదు. సదరు జాబితాను ఈ ప్రతిపాదనతో పరిశీలనార్ధం జతపర్చడమైనది.

కావున, మిగిలిన 23 మంది టీచరుల బదిలీ దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సుచేస్తూ వారిని మన నగరపాలక సంస్థకు పోస్టింగ్ చేయవలసినదిగా కోరుతూ తీర్మానించవలసినదిగా కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-3014/2003).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.29-12-2005న జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సంతాప తీర్మానములు:-

1) ది.27-11-2005న ప్రమాదవశాత్తు మున్నేరు నదిలో రవీంద్ర భారతి స్కూలునకు చెందిన 15 మంది విద్యార్థులు నీట మునిగి మృతి చెందటం విచారకరమని, వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ తీవ్ర సంపాతాన్ని తెలియజేయుచూ వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

2) అనేక సంవత్సరములుగా సీనియర్ పార్లమెంటేరియన్‌గా మరియు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగారైన శ్రీ పి.ఎం. సయీద్ గారు ది.18-12-2005న మృతి చెందినారు. వారు దేశానికి చేసిన సేవలను అభివర్ణిస్తూ వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడుతూ ఆయన మృతికి తీవ్ర సంతాపాన్ని తెలుపుతూ వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

3) ది.28-12-2005 రాత్రి మరణించిన ప్రస్తుత విశాఖపట్టణం శాసన సభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

1/540 - ధృవపర్చడమైనది.
2/541 - ప్రశ్నలు - జవాబులు.

3/542 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
4/543 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
5/544 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
6/545 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

7/546 - హైదరాబాద్ అర్బన్ ఏరియాలో వసూలు చేయుచున్న రేట్లను విజయవాడ కార్పోరేషన్ ఏరియాలో కూడా వసూలు చేయవలసినదిగా తీర్మానించుచూ డిమార్కేషన్ - "ఎఫ్-లైను" ఛార్జీలు మాత్రము ఆఫీసు సూచించిన రేట్లను వసూలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

8/547 - రికార్డు చేయుచూ, సదరు ప్రాంతాలలో వున్న వారు వెంటనే ప్లాట్స్ రిజిస్ట్రేషన్స్ చేసుకొనుటకు కమీషనర్ గారు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

9/548 - ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

10/549- ప్రతిపాదన ఆమోదించుచూ, ట్రాన్స్‌కో వారిని నగరంలో వున్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

11/550- ప్రతిపాదన ఆమోదించడమైనది.
12/551- ప్రతిపాదన ఆమోదించడమైనది.
13/552- క్రికెట్‌పిచ్‌ను నష్టపర్చకుండా క్రీడలను అనుమతించవలసినదిగా తీర్మానించడమైనది.

14/553- ప్రతిపాదన ఆమోదించడమైనది.
15/554- విద్యా కమిటీకి రిఫర్‌చేస్తూ తీర్మానించడమైనది.

16/555 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

17/556 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

18/557 – నిబంధనల ప్రకారము కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

19/558 – జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వ నిబంధనలను అమలుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

20/559 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

21/560 – వైను షాపులు, బార్ అండ్ రెస్టారెంటులకు ఎస్.ఓ.సి.లు మంజూరు చేయునపుడు నిబంధనలు ఖచ్చితంగా అమలుపర్చుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

22/561 – జిల్లా విద్యాశాఖాధికారులు ప్రభుత్వ నిబంధనలను అమలుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

23/562 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

24/563 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

25/564 – సదరు అంశమును ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

26/565 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

27/566 – ప్రతిపాదన ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వ అనుమతిని కోరడమైనది.

28/567 – మేయరు గారి అధ్యక్షతన పార్టీ ఫ్లోర్ లీడర్లు : శ్రీ కునుకు రాజశేఖర్, శ్రీ పి.గౌతమ్ రెడ్డి, శ్రీ సిహెచ్.బాబూరావు, శ్రీ ఎరుబోతు రమణా రావు మరియు శ్రీ ఖాదర్, శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, శ్రీ యస్.నరసరాజు, శ్రీ యస్.రామలింగమూర్తి, శ్రీమతి అన్నే ప్రసన్న, శ్రీ దోనేపూడి కాశీనాథ్, శ్రీ పాట్లూరి శివ సాయి ప్రసాద్ గార్లతో రజతోత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ తీర్మానించడమైనది.

29/568 – ఏ విధమైన వ్యక్తిగత నివాస గృహములకు నీటి మీటర్లు బిగించరాదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

30/569 – కమీషనర్ గారిని వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

31/570 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

32/571 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేస్తూ తీర్మానించడమైనది.

33/572 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

34/573 – ప్రతిపాదన ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరుతూ తీర్మానించడమైనది.

**35/574** – ప్రతిపాదన ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరుతూ తీర్మానించడమైనది.

**36/575** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**37/576** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**38/577** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**39/578** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**40/579** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**41/580** – విద్యా కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

**42/581** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**43/582** – ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

**44/583** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**45/584** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**46/585** – తక్షణమే రిపేర్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**47/586** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
**48/587** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**49/588** – బోయపాటి శివరామ కృష్ణయ్య హైస్కూలు నందు గల లెట్రిన్స్ పైపు లైనును దగ్గరలో గల అండర్ గ్రౌండ్ కనెక్షన్ ఇచ్చుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**50/589** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
**51/590** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**52/591** – తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**53/592** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**54/593** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**55/594** – ప్రతిపాదనను ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

**56/595** – ట్రాఫిక్ కమిటీకి రిఫర్ చేయడమైనది.
**57/596** – ట్రాఫిక్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**58/597** – గత కౌన్సిల్ కాలములో (తీర్మానము నెం.332, తేది: 04-01-2005) ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జినకు ''కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య బ్రిడ్జి'' గా నామకరణం చేయటం జరిగింది. కావున, ఈ ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

59/598 – ప్రతిపాదన ఆమోదించుచూ అందుకు అగు వ్యయం రాష్ట్ర ప్రభుత్వం నుండి కోరుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

60/599 – తక్షణమే రోడ్లు రిపేర్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

61/600 – ఆఫీసు రిమార్కులు కోరడమైనది.
62/601 – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

63/602 – ఏ విధమైన వ్యక్తిగత నివాస గృహములకు నీటి మీటర్లు బిగించరాదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

64/603 – నిబంధనలు ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

65/604 – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

66/605 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
67/606 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

68/607 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

69/608 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
70/609 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
71/610 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
72/611 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

73/612 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

74/613 – ప్రతిపాదన ఆమోదించడమైనది.
75/614 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

76/615 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
77/616 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
78/617 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
79/618 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
80/619 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
81/620 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

82/621 – పెరుగుతున్న జనాబాను దృష్టినందుంచుకొని ప్రతిపాదనను ఆమోదించుచూ, తగు చర్యలు చేపట్టుటకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., వార్కి రిఫర్ చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరడమైనది.

83/622 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**84/623** – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

**85/624** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**86/625** – ప్యాచ్ వర్క్‌లు వెంటనే చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**87/626** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**88/627** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**89/628** – తక్షణమే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**90/629** – J.N.U.R.M., ద్వారా చేపట్టబడు అభివృద్ధి పథకాల వివరాలు మరియు నిబంధనలతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**91/630** – ప్రతిపాదనను ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వం ముందుంచడమైనది.

**92/631** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**93/632** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**94/633** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**95/634** – ప్రతిపాదన ఆమోదించుచూ, తగు చర్యలు చేపట్టుటకు ట్రాన్స్‌కో వారికి రిఫర్ చేయడమైనది.

**96/635** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**97/636** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**98/637** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**99/638** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**100/639** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**101/640** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**102/641** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**103/642** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**104/643** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**105/644** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**106/645** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**107/646** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**108/647** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**109/648** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**110/649** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**111/650** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**112/651** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
**113/652** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**114/653** – మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పథకాల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**115/654** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**116/655** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.
**117/656** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**118/657** – అన్ని విభాగాల అధిపతులు అందుబాటులో వుండే విధముగా కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**119/658** – మరమ్మత్తులు నిర్వహించవలసినదిగా తీర్మానించడమైనది.
**120/659** – మరమ్మత్తులు నిర్వహించవలసినదిగా తీర్మానించడమైనది.

**121/660** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**122/661** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**123/662** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**124/663** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**125/664** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**126/665** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**127/666** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**128/667** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**129/668** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**130/669** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**131/670** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**132/671** – క్రికెట్ పిచ్‌ను నష్టపర్చకుండా వుండే క్రీడలను అనుమతించవలసినదిగా తీర్మానించడమైనది.

**133/672** – ప్రతిపాదన ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

134/673 – ప్రతిపాదన ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

135/674 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

136/675 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

137/676 – నగరములో వివిధ ప్రాంతములలో నిర్మించిన మరుగుదొడ్లకు కార్పొరేషన్ ద్వారా కల్పించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్స్ రెగ్యులరైజ్‌చేస్తూ, డ్రైనేజి పన్నును వసూలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

138/677 – ప్రతిపాదనను ఆమోదించుచూ ట్రాన్స్‌కో వారిని వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

139/678 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

140/679 – కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

141/680 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

142/681 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
143/682 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

144/683 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

145/684 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
146/685 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
147/686 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

148/687 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
149/688 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
150/689 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
151/690 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

152/691 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

153/692 – నిరుద్యోగ భృతి మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

154/693 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

155/694 – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

156/695 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

157/696 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**158/697** – ప్రతిపాదనలో స్పష్టత లేకపోవుట వలన తీర్మానం అవసరం లేదని భావించడమైనది.

**159/698** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**160/699** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**161/700** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**162/701** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**163/702** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**164/703** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**165/704** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**166/705** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**167/706** – కమీషనర్ గారిని తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**168/707** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**169/708** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**170/709** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**171/710** – విద్యా విషయక ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**172/711** – ప్రతిపాదనను ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది
**173/712** – ప్రతిపాదనను ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది

**174/713** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**175/714** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**176/715** – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేస్తూ తీర్మానించడమైనది.

**177/716** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
**178/717** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**179/718** – అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**180/719** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**181/720** – ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**182/721** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**183/722** – కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
**184/723** – ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**185/724** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
**186/725** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.
**187/726** – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

188/727 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

189/728 – నగరములో వున్న పబ్లిక్ కుళాయిల వద్ద ప్లాట్‌ఫారమ్‌లు మరియు దాని చుట్టూ వరలు వుండే విధముగా చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

190/729 – ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

191/730 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

192/731 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

193/732 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

194/733 – మహిళా మరియు ఇతర సంక్షేమ పథకాల అమలుపై అధికారులు తదుపరి సమావేశం నందు పూర్తి వివరములతో ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది.

195/734 – లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

196/735 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

197/736 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

198/737 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

199/738 – రికార్డు చేయడమైనది.

200/739 – జి.ఓ.ను రికార్డు చేస్తూ ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

201/740 – రికార్డు చేయడమైనది.
202/741 – రికార్డు చేయడమైనది.
203/742 – రికార్డు చేయడమైనది.
204/743 – రికార్డు చేయడమైనది.
205/744 – రికార్డు చేయడమైనది.
206/745 – రికార్డు చేయడమైనది.
207/746 – రికార్డు చేయడమైనది.
208/747 – రికార్డు చేయడమైనది.

209/748 – ఆమోదించడమైనది.

210/749 – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

211/750 – తిరస్కరించడమైనది.

212/751 – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

మే య రు.